జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 24 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 33 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528




# టీటీడీ నిబంధనలు మరింత కఠినతరం

- కల్తీ నెయ్యిపై సీఎం కీలక ప్రకటన
- రేపు అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చ
- సీఎం చంద్రబాబును అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో కలిసిన మంత్రులు
- అన్యమతస్థులకు డిక్లరేషన్ నిబంధన మరింత కఠినతరం చేయాలనే అంశంపై చర్చ

**అమరావతి**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రేపు (మంగళవారం) ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలతో నెయ్యి కల్తీపై చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును మంత్రులు కలిశారు. అన్యమతస్థులకు డిక్లరేషన్ నిబంధన మరింత కఠినతరం చేయాలనే అంశంపై చర్చించారు. తిరుమల శ్రీవారి ప్రసాదం తయారీలో ఉపయోగించే నెయ్యిలో రసాయనాల మిశ్రమంపై శాసనసభలో మంగళవారం 4 గంటల పాటు చర్చ జరగనుంది. మంగళవారం ఉదయం ప్రశ్నోత్తరాల అనంతరం జీరో అవర్ రద్దు చేసి ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు కల్తీ నెయ్యిపై చర్చించాలని నిర్ణయించారు. నెయ్యి కల్తీపై కూటమి ఎమ్మెల్యేలతో మాట్లాడించాలని నిర్ణయం తీసుకున్నారు. స్వల్ప అస్వస్థత కారణంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ రోజు సభకు రాలేదు. రేపు సభకు వచ్చిన తరువాత కల్తీ నెయ్యిపై పవన్ కల్యాణ్ కూడా ఈ చర్చలో పాల్గొనే అవకాశం ఉంది. మధ్యాహ్నం 12.30 గంటలకు కల్తీ నెయ్యిపై సీఎం చంద్రబాబు ఓ ప్రకటన చేయనున్నారు. - మిగతా 3లో






## తమిళనాడులో 74 లక్షల ఓట్లు తొలగింపు

- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు మోగనున్న ఎన్నికల నగారా
- ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం



## బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి

- ఆ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ
- త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నేపథ్యంలో బంగాల్ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ
- బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని పిలుపు

# రాజమహేంద్రవరం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు సాయం

- అసెంబ్లీలో ప్రకటించిన సీఎం చంద్రబాబు
- కల్తీ పాల కారణంగా అనారోగ్యం బారిన పడిన ఘటనపై అధికారులతో సమీక్ష
- సీఎం సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ అధికారులు
- ఘటనపై వివరాలు తెలుసుకున్న సీఎం
- వరలక్ష్మి డెయిరీకి చెందిన కల్తీ పాల వల్లే పలువురు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది
- సెక్షన్ 194 కింద బాధ్యులపై కేసు నమోదు చేశాం



**అమరావతి**

రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్?లో స్థానికులు అస్వస్థతకు గురైన ఘటనపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. లాలాచెరువు ప్రాంతంలో నలుగురు చనిపోయారని, 8 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వరలక్ష్మి డెయిరీకి చెందిన కల్తీ పాల వల్లే పలువురు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. సెక్షన్ 194 కింద బాధ్యులపై కేసు నమోదు చేశామన్నారు. అంతకుముందు కల్తీ పాల కారణంగా అనారోగ్యం బారిన పడిన ఘటనపై జిల్లా - మిగతా 3లో



## అసంఘటిత కార్మికులకు అండగా ఉంటాం

- ఈ - శ్రమ్ పోర్టల్ లో 88.16 లక్షల కార్మికులు
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**అమరావతి**

అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. అసంఘటిత కార్మిక రంగానికి సంబంధించి ఎమ్మెల్యే వాల్మీకి పార్థ సారథి అడిగిన ప్రశ్నకు మంత్రి సుభాష్ సోమవారం అసెంబ్లీలో సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ., ఇ - శ్రమ్ పోర్టల్ లో మొత్తం 88,16, 453 మంది అసంఘటిత కార్మికులు తమ సమాచారాన్ని నమోదు చేసుకున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి పోర్టల్ లో 18,24,221 మంది తమ పేర్లను - మిగతా 3లో

# ఏమాత్రం మారని వైఎస్సార్సీపీ సభ్యుల తీరు

**ఇందాపూర్ డెయిరీపై చర్చించాలని మండలిలో పోడియం వద్ద వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీల వరుసగా 5వ రోజూ ఆందోళన**

**సభ్యుల ఆందోళనతో సభను వాయిదా వేసిన మండలి ఛైర్మన్.. 5వ రోజూ మండలి వాయిదా**



**అమరావతి**

శాసనమండలిలో వైఎస్సార్సీపీ సభ్యుల తీరు ఏమాత్రం మారలేదు. హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ ద్వారా టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై శాసన మండలిలో వరుసగా 5వ రోజూ కార్యకలాపాలు స్తంభించాయి. ఈ అంశంపై మండలిలో చర్చించేందుకు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు వరుసగా 5వ రోజు వాయిదా తీర్మానం ఇవ్వగా దాన్ని మండలి ఛైర్మన్ తిరస్కరించారు. సభలో చర్చించాల్సిందేనంటూ ప్లకార్డులు పట్టుకుని పోడియంను చుట్టుముట్టి నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఆందోళనల మధ్యే ప్రశ్నోత్తరాలను మండలి ఛైర్మన్ చేపట్టారు. వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళన ఉద్ధృతం చేయడం, సభలో గందరగోళం నెలకొనడంతో సభను కాసేపు వాయిదా వేశారు. అనంతరం ఈ నెల 20న తాము మండలిలో ఆందోళన చేస్తోన్న సీసీ టీవీ ఫుటేజీ ఒరిజినల్ వీడియోలు రిలీజ్ చేయాలంటూ మండలి ఛైర్మన్ ఛాంబర్ ముందు ధర్నా చేశారు. ప్లకార్డులు పట్టుకుని, విజిల్స్ వేస్తూ నినాదాలు - మిగతా 3లో

# రాజమహేంద్రవరం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు సాయం

-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. అనారోగ్యం బారిన పడిన, మరణించిన ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం బాధితులకు అందుతున్న వైద్యసాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు వివరించారు. చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని సీఎం సూచించారు. "కిమ్స్ ఆస్పత్రి సమాచారం ప్రకారం వాంతులు, కడుపునొప్పితో వచ్చారు. మూత్రం నిలిచిపోవడం, డయాలసిస్ సమస్యలతో ఆస్పత్రులకు వచ్చారు. వీరంతా లాలాచెరువు ప్రాంతంలోని చౌడేశ్వరీనగర్, స్వరూప్‌నగర్ వాసులు. క్లినికల్ పరీక్షల్లో రక్తంలో యూరియా, సీరం, క్రియాటిన్ స్థాయిలు పెరిగినట్లు గమనించారు. వెంటనే నమూనాలు తీసుకొని ల్యాబ్‌లకు పంపారు. కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలోని వరలక్ష్మి మిల్క్ డెయిరీ నుంచి 106 మందికి పాల సరఫరా అయింది. వరలక్ష్మి మిల్క్ డెయిరీ నుంచి వచ్చిన పాలే ఈ అస్వస్థతకు కారణమని నిర్ధరించారు". – సీఎం చంద్రబాబు రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో విక్రయదారులు 106 ఇళ్లకు పాలు పంపిణీ చేస్తున్నారని అధికారులు వివరించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని అధికారులు తెలిపారు. మిగిలిన అందరి నుంచి శాంపిల్స్ తీసుకుంటున్నామన్నారు. పాల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపామని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలతో పాటు ర్యాపిడ్ టెస్ట్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని అధికారులు వివరించారు. ఫలితాల అనంతరం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రాజమహేంద్రవరం వెళ్లాలని ఆదేశించారు.

**ఇంటింటి సర్వే కొనసాగుతోంది:**

రాజమహేంద్రవరంలో అనూరియా (మూత్రం ఆగిపోవడం) మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు. కిడ్నీ సంబంధిత సమస్యలతో కొంతమంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. ఆరోగ్యశాఖ, నగరపాలక అధికారులు ఇంటిటా సర్వే చేపట్టినట్లు క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. కల్తీ పాలన ఆరోపణల నేపథ్యంలో పాలు పోసే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. 42 మంది రైతుల నుంచి పాల సేకరణ జరుగుతోందని, పశువులు, వాటి ఆహారం శాంపిల్స్ సేకరించినట్లు కీర్తి చేకూరి చెప్పారు. పాల వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పాలు, పెరుగు శాంపిళ్లను ఫుడ్ సేఫ్టీ విభాగం సేకరించిందని అన్నారు. స్థానికుల్లో ఏ లక్షణాలున్నా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ భరోసానిచ్చారు. ఏ లక్షణాలున్నా 94940 60060 ద్వారా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. "ఇప్పటివరకు 73 శాంపిల్స్ సేకరించాం. ఇవాళ సాయంత్రానికి ఫలితాలు వస్తాయి. ఇంటింటి సర్వే కొనసాగుతోంది. ఎలాంటి లక్షణాలున్నా చికిత్స అందిస్తున్నాం. 42 మంది రైతుల నుంచి పాల సేకరణ జరుగుతోంది. పశువులు, వాటి ఆహారం శాంపిల్స్ సేకరించాం. పాలు, పెరుగు శాంపిళ్లను ఫుడ్ సేఫ్టీ విభాగం సేకరించింది. ఇప్పటివరకు నలుగురు మరణించారు. తాడి కృష్ణవేణి, తాడి రమణి, రాధాకృష్ణమూర్తి, శేషగిరిరావు మరణించారు. 8 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇంటింటికి వెళ్లి రక్త నమూనాల సేకరణ కొనసాగుతోంది." – కీర్తి చేకూరి, జిల్లా కలెక్టర్

నాలుగుకు చేరిన అనూరియా మృతులు: ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ ఇద్దరు మృతి చెందారు. కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రుల్లో పలువురికి చికిత్స చేస్తున్నారు. కలుషిత పాలు తాగి అస్వస్థతకు గురై బాధితులు ఆస్పత్రిలో చేరారు. రాజమహేంద్రవరం ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఘటన జరిగిన ప్రాంతాల్లో పాలు, నీరు, ఇతర నమూనాల సేకరణించారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు అధికారులు ఏర్పాటు చేశారు. ఘటనపై ఆరోగ్యశాఖ, నగరపాలక అధికారులు ఇంటింటా సర్వే చేపట్టారు. శాంపిళ్ల సేకరణ జరుగుతోంది: ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించి సమీక్షలు చేస్తున్నామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ తెలిపారు. పాలు సరఫరా చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. అనధికారికంగా నడుపుతున్న డెయిరీని సీజ్ చేశామని పేర్కొన్నారు. విజయవాడ నుంచి కూడా నిపుణులు వచ్చారని తెలిపారు. శాంపిళ్ల సేకరణ జరుగుతోంది. వాటి ఫలితాలు వచ్చాక మరిన్ని వివరాలు వస్తాయన్నారు.

# అనంతబాబు అడ్డంగా ఇరుక్కున్నట్టేనా





**రాజమండ్రి :** ఏపీ పాలిటిక్స్‌లో సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ట్విస్టులే ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. నాలుగేళ్లుగా ఎన్నో మలుపులు తిరుగుతూ వస్తున్న మర్డర్ కేసుపై..లేటెస్ట్‌గా సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో ఈ కేసు విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్యాప్తు సంస్థలు, నిందితుడు ఒక్కటైనట్లుగా బిహేవ్ చేశారని మండిపడింది. దర్యాప్తులో పోలీసుల తీరును తప్పుబట్టిందినిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లు కనిపిస్తోందని..ఇంత దారుణంగా వ్యవస్థలు నిర్వీర్యం అవుతుంటే డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది కోర్టు. అనంతబాబుకు బెయిల్ వచ్చేలా ఉద్దేశపూర్వకంగానే ఛార్జిషీట్ దాఖలు వేయడంలో ఆలస్యం చేశారని, నిందితుడితో పోలీసులు కుమ్మక్కైనట్లు స్పష్టం అవుతుందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నవంబర్ 18లోపు ట్రయల్ కోర్టు విచారణను పూర్తి చేసి, కేసు విచారణ కోసం మార్చి 31 లోగా హైకోర్టు ఒక సీనియర్ జ్యుడిషియల్ ఆఫీసర్‌ను ప్రత్యేకంగా నియమించాలని కూడా ఆదేశించింది కోర్టు. 2022 మే 19న ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య జరిగింది.ఈ కేసులో ఆరోపణలు ఫేస్ చేస్తున్న అనంతబాబు బెయిల్ మీదున్నారు. ఇప్పుడాయన అజ్ఞాతంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. హత్యలో అనంతబాబు భార్య ప్రమేయం ఉందని ఆరోపించిన సిట్..చార్జిషీట్‌లో ఆమెను ఏ-2గా పేర్కొంది. ప్రస్తుతం అనంతబాబు సతీమణి లక్ష్మీదుర్గ కూడా పరారీలో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే నిందితుడు 2022 నుంచి మధ్యంతర బెయిల్ మీదున్నా..ఇప్పటికీ దర్యాప్తు పూర్తి కాకపోవడం ఏంటంటూ సుప్రీంకోర్టు మండిపడింది.ఇది పోలీసుల నిర్లక్ష్యం కాకపోతే మరేమిటని కూడా ప్రశ్నించింది. సాక్షులను బెదిరించడానికి ప్రయత్నించినా, ఆధారాలను మాయం చేయాలని చూసినా బెయిల్ రద్దు చేస్తామని హెచ్చరించింది కోర్టు. అయితే లేటెస్ట్‌గా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో నాడు ఈ కేసు దర్యాప్తులో కీలకంగా పనిచేసిన పోలీసుల చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ ఘటన జరిగినప్పుడు కాకినాడ జిల్లా ఎస్పీగా ఉన్న రవీంద్రనాథ్‌రెడ్డితో పాటు..అప్పటి అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీలు భీమారావు, మురళీ, సీఐ మురళీకృష్ణారెడ్డిపై వేటు తప్పదని పోలీస్ శాఖలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.కీలక పోలీస్ ఆఫీసర్లు.. డ్రైవర్ సుబ్రహ్మణ్యం మర్డర్‌ను.. అనుమానాస్పద హత్యగా నమోదు చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలు ఉన్నాయి. బాధితులు, దళిత సంఘాల ఆందోళనలతో కేసును హత్య కేసుగా మార్చారు. కానీ, అనంతబాబును అరెస్ట్ చేయడానికి కనీసం ప్రయత్నం చేయలేదని అప్పట్లో పెద్ద దుమారం నడిచింది. పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు రావడంతో తప్పని పరిస్థితుల్లో అనంతబాబును అరెస్ట్ చేశారన్న విమర్శలు వచ్చాయి.అనంతబాబు అరెస్టు సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు కాంట్రవర్సీ అయింది. నిందితుడిగా ఆరోపిస్తున్న వ్యక్తిని జిల్లా ఎస్పీ అనంతబాబు గారు అని సంబోధించడం హాట్ టాపిక్ అయింది. హత్య జరిగిన ఘటనా స్థలిలో సీసీ ఫుటేజీలను..నిందితుల కాల్ రికార్డులు సేకరించలేదని..గూగుల్ టేకవుట్ కోసం సకాలంలో ప్రయత్నించాల్సి ఉన్నా, కావాలని లేట్ చేశారని ఎన్నో అలిగేషన్స్ ఉన్నాయి. హత్య తర్వాత అనంతబాబు నుంచి పోలీసులు సీజ్ చేసిన ఫోన్‌ను ఇప్పటికీ ఓపెన్ చేయలేదని అంటున్నారు.పైగా అనంతబాబుకు నేర చరిత్ర లేదంటూ చార్జిషీటులో మెన్షన్ చేసి..బెయిల్ రావడానికి మార్గం సుగమం చేశారన్న విమర్శలు వచ్చాయి. ఫైనల్‌గా ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలతో కేసు దర్యాప్తు మరింత స్పీడప్ అయ్యే అవకాశం ఉంది. కోర్టు అనంతబాబు బెయిల్‌ను కంటిన్యూ చేయడంతో..ఏ-2గా ఉన్న ఆయన భార్య లక్ష్మీదుర్గను అరెస్ట్ చేసేందుకు పోలీసులు రెడీ అవుతున్నట్లు టాక్ నడుస్తోంది. ఇక అప్పటి పోలీస్ అధికారులపై వేటు వేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది. అనంతబాబు డ్రైవర్ హత్య కేసు ఇంకా ఎన్ని మలుపులు తీసుకుంటుందో.? ఏం జరగబోతుందో వేచి చూడాలి మరి.

# జెన్ జీ టీమ్ తయారు చేస్తున్న జనసేన



**కాకినాడ :** ఒక్క సీటుతో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి.. చట్టసభల్లోకి అడుగు పెట్టింది జనసేన. ఏకంగా 21 సీట్లతో కింగ్ మేకర్‌గా కూటమిలో కొనసాగుతోంది. అయితే ఈ ఏడాదిన్నర కాలంగా ప్రభుత్వం, పాలనపైనే ఫోకస్ పెట్టిన జనసేనాని..ఇప్పుడు పార్టీ పటిష్టత కోసం సీరియస్ కాన్సన్‌ట్రేషన్ చేశారు. గ్రౌండ్ లెవల్‌లో క్యాడర్ బలోపేతం కోసం ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికంటే మరింత బలపడి టీడీపీ, వైసీపీతో సమానంగా స్ట్రాంగ్ ఫోర్స్‌గా నిలబడాలన్నది పవన్ వ్యూహంగా కనిపిస్తోంది. ఇంతకాలం పార్టీ బలోపేతంపై పెద్దగా ఫోకస్ చేయని పవన్..ఫ్యూచర్ పాలిటిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని గ్రాస్ రూట్ లెవెల్ నుంచి రాష్ట్ర స్థాయి దాకా జనసేనను పటిష్టం చేయాలని డిసైడ్ అయ్యారట. పవర్‌లో ఉన్నాం కాబట్టి.. పార్టీని స్ట్రెంథెన్ చేసేందుకు ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట.పవన్ కోసం పనిచేస్తున్న లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. పార్టీకి అంతో ఇంతో క్యాడర్ ఉంది. కానీ సంస్థాగతంగా జనసేనకు బలమైన పునాదులు లేవు. గ్రామ, మండల, జిల్లా కమిటీలు స్ట్రాంగ్‌గా లేని పరిస్థితి. పైగా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై.. వైసీపీ, టీడీపీ వెంట నడుస్తున్నట్లుగా జనసేనకు బ్యాక్ బోన్‌గా నిలుస్తున్న ఫిక్స్‌డ్ ఓటర్లు కూడా లేరు. ఇప్పటికే ఓటర్లుగా ఉన్న వారిలో మెజార్టీ ప్రజలు పార్టీల వారీగా విడిపోయిన పరిస్థితి. ఏ పార్టీకి సంబంధం లేని వారు పరిస్థితులను బట్టి..ఓసారి వైసీపీకి, మరోసారి టీడీపీకి మద్దతు తెలుపుతుంటారు. అయితే జనసేనకు కూడా వైసీపీ, టీడీపీ లాగా ఒక బలమైన వర్గాన్ని వెన్నుముకగా మార్చుకోవాలన్నది పవన్ ఆలోచన అంటున్నారు. జెన్ జీ సెంట్రిక్‌గా పాలిటిక్స్ చేస్తూ.. 20, 25 ఏళ్లలోపు వారిని జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులు అయ్యేలా చేయాలనేది పవన్ వ్యూహమంటున్నారు.రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే పవన్ స్ట్రాటజీ సిద్ధం చేస్తున్నారట. పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, జెన్ జీ ఆలోచనలను అర్థం చేసుకోవాలని లీడర్లకు నొక్కి చెప్తున్నారట పవన్. కూటమితో సమన్వయం, యువత ఆకాంక్షలు, ప్రజలతో సన్నిహిత సంబంధాలతో జనసేన మరోసారి ప్రభంజనం సృష్టించేలా పవన్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారట. ప్రత్యేకంగా జెన్ జీ తరం సరికొత్తగా ఆలోచిస్తోందని..వారిని పార్టీకి దగ్గర చేయాలనేది సేనాని ఆలోచనగా చెబుతున్నారు.జెన్ జీ అన్నది ఇప్పుడు వరల్డ్ వైడ్‌గా హాట్ టాపిక్‌గా ఉంది. పలు దేశాల్లో ప్రభుత్వాల తీరు నిరసిస్తూ తిరుగుబావుటా ఎగరవేస్తూ జెన్ జీ సత్తా చాటుతోంది. యువ కెరటాలై కన్నెర్ర చేస్తూ ప్రభుత్వాలకు వణకు పుట్టిస్తున్నారు. ఈ మధ్య దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు జెన్ జీ గురించే ఎక్కువగా మాట్లాడుతున్నాయి. దేశంలోని జెన్ జీ నిర్మాణాత్మకమైనదని ఇటీవలే ప్రధాని మోదీ కూడా కామెంట్స్ చేశారు. 1997 నుంచి 2012 మధ్య జన్మించిన జనరేషన్‌ను జెన్ జీగా పిలుస్తారు. సోషల్ మీడియా వేదికల ద్వారా రూపుదిద్దుకున్న మొదటి నిజమైన డిజిటల్ తరంగా చెబుతారు. అలాంటి జెన్ జీలను తమ వైపునకు తిప్పుకోవాలనేది జనసేన ప్రత్యేక కార్యాచరణగా ఉంది.ఏపీ రాజకీయాల్లో..అయితే టీడీపీ లేకపోతే వైసీపీ అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఏపీలో థర్డ్ ఫోర్స్‌గా జనసేన దూసుకుని రావడానికి ఇదే సరైన సమయమని..అందుకు యువతను ఆయుధంగా మల్చుకోవాలనేది పవన్ ప్లాన్‌గా చెబుతున్నారు. టీడీపీకి ఎప్పటి నుంచో బలమైన క్యాడర్ గ్రౌండ్ లెవల్ వరకు ఉంది. విపక్షంలో ఉన్న వైసీపీకి కూడా చెప్పుకోదగ్గ బలమే ఉంది. అయితే ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లలో ఉన్న స్తబ్దతను తమ పార్టీ ఎదుగుదలకు అనువుగా మార్చుకోవాలని జనసేన చూస్తోందట. 2029 ఎన్నికల నాటికి ఏపీలో మూడో అతి పెద్ద పొలిటికల్ ఫోర్స్‌గా నిలబడాలనే ప్లాన్‌తో జెన్ జీకి ఆకర్షించేలా పావులు కదుపుతున్నారట. అంతకంటే ముందే లోకల్ బాడీ ఎన్నికల్లో తన సత్తాను చాటితే..వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేలను గెలిపించుకోవడం ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారట.స్థానిక సంస్థల్లో, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యువతకు అవకాశం ఇచ్చి రోల్ మోడల్‌గా నిలవాలన్నది జనసేన ప్లాన్ అంటున్నారు. 20, 25 ఏళ్లలోపు యువకులను తమ పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షిస్తే..తమకు సాలిడ్ ఓట్ బ్యాంకు ఉండటమే కాదు..పార్టీకి బలమైన పునాదులు పడుతాయని భావిస్తున్నారట. భవిష్యత్ అంతా యువతే కాబట్టి..పైగా జెన్ జీ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసేలా..జెన్ జీల సెంట్రిక్‌గా ఫ్యూచర్ ప్లాన్లు తయారు చేస్తున్నారట.ఓవైపు వైసీపీ వీక్ అయిన చోట తాము ఆల్టర్నేట్‌గా బలపడాలనే స్కెచ్‌తో పాటు..మిగతా పార్టీలతో సమానంగా తమకు డెడికేటెడ్ ఓటు బ్యాంకును తయారు చేసుకునే స్కెచ్ వేస్తున్నారట. జనసేన ప్రజల కోసం పనిచేస్తుందని..ఆ పార్టీలోకి వెళ్తేనే రాజకీయ అవకాశాలు దక్కుతాయని యువతకు నమ్మకం కలిగించేలా సరికొత్త మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. జెన్ జీస్‌ను అట్రాక్ట్ చేసేలా పవన్ వేస్తున్న వ్యూహాలు ఎంత వరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

## అసంఘటిత కార్మికులకు అండగా ఉంటాం

-మొదటిపేజీ తరువాయి

నమోదు చేసుకున్నారని చెప్పారు. వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల నమోదును వేగవంతం చేస్తున్నామన్నారు. కార్మికుల ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అసంఘటిత కార్మికులకు ఉచిత వైద్య సేవలతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని కార్మిక శాఖ మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. ప్రసూతి సహాయం కోసం రూ.20,000., వివాహ కానుక కింద రూ.40,000., సాధారణ మరణం సంభవిస్తే రూ.60,000., సహాయం చేయడంతో పాటు అంత్యక్రియల ఖర్చులకు తక్షణమే రూ.20,000., ఆర్థిక సహాయం చేస్తున్నామని మంత్రి వివరించారు. అదే విధంగా 1వ తరగతి నుంచి 12వ తరగతి చదివే నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ పథకం కూడా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు భవనాలతో సంబంధం లేకుండా భవన నిర్మాణ కార్మికులు వివిధ పనుల్లో నిమగ్నమై ఉండటంతో పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరిస్తున్నామని చెప్పారు. అసంఘటిత కార్మికుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సుభాష్ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

## ఏమాత్రం మారని వైఎస్సార్సీపీ సభ్యుల తీరు

-మొదటిపేజీ తరువాయి

చేశారు. పెద్దఎత్తున ఆందోళన చేస్తోన్న సభ్యులను పిలిచిన ఛైర్మన్ ఫుటేజీ ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

**ప్రత్యేక అంశాల ప్రస్తావనకు అవకాశం**

ఇదే సమయంలో వరుసగా 5 రోజుల పాటు సభా కార్యకలాపాలు నిలిచిపోవడం, సభలో వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళన చేస్తోన్న దృష్ట్యా సభా కార్యకలాపాల నిర్వహణ కోసం మండలి బీఏసీ సమావేశమైంది. ఛైర్మన్ కొయ్యే మోషను రాజు అధ్యక్షతన సమావేశంలో సభలో ప్రజా సమస్యలపై చర్చించడంపై చర్చించారు. ఈ నెల 26న మండలిలో తిరుమల కల్తీ లడ్డూపై చర్చించాలని నిర్ణయించారు. అదే విధంగా వ్యవసాయం, లా అండ్ ఆర్డర్ తదితర సమస్యలపై స్వల్పకాలిక చర్చ జరపాలని నిర్ణయించారు. అనంతరం 1.45 గంటలకు సభ ప్రారంభం కాగా సభ్యులు ప్రత్యేక అంశాల ప్రస్తావనకు ఛైర్మన్ అవకాశం కల్పించారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలతో చనిపోయిన ఘటనలపై హోం మంత్రి సభలో స్టేట్?మెంట్ ఇచ్చారు. ఘటనను ఖండించిన హోం మంత్రి కల్తీ పాల ఘటనపై ప్రభుత్వం దర్యాప్తు జరుపుతోందని బాధ్యులపై చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. హోం మంత్రి సమాధానం అనంతరం మండలి రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు. ఆ ఆరోపణలు అవాస్తవం: ఈ సందర్భంగా మండలిలో ఎమ్మెల్సీ బొత్స మాట్లాడుతూ తిరుమల లడ్డూ కల్తీపై ఈ నెల 26న మండలిలో చర్చించాలని నిర్ణయించారని అలానే 24న లా అండ్ ఆర్డర్, 25న వ్యవసాయంపై చర్చిస్తారని తెలిపారు. సాగునీటిపారుదల, విద్య, పెట్టుబడులపైనా చర్చకు ప్రభుత్వం అంగీకరించిందని బొత్స తెలిపారు. ఇటీవల వైఎస్సార్సీపీ సభ్యులు చెప్పులు వేసుకుని వేంకటేశ్వర స్వామి ఫొటోలు పట్టుకున్నారనే ఆరోపణలు అవాస్తవమని చెప్పారు. ఒరిజినల్ వీడియో ఫుటేజీ ఇచ్చేందుకు ఛైర్మన్ సమ్మతించారని వెల్లడించారు.

## టీటీడీ నిబంధనలు మరింత కఠినతరం

-మొదటిపేజీ తరువాయి

టీటీడీ నిబంధనలు ప్రకారం అన్యమతస్థులు శ్రీవారి దర్శనం చేసుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధనను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

**స్వర్ణ దేవాలయం తరహాలో**

తిరుమలలోనూ స్వర్ణ దేవాలయం తరహాలో చట్టాన్ని తీసుకొచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అమృతసర్‌లో స్వర్ణ దేవాలయానికి ఉన్న ప్రత్యేక చట్టం ద్వారా తప్పు చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే అధికారం ఉంది. అటువంటి చట్టాన్ని తిరుమల తిరుపతి దేవస్థానంకు కూడా తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తీసుకునే వెసులుబాటు కల్పించే దిశగా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. స్వర్ణ దేవాలయం చట్టాన్ని వెంటనే అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

**రేపు అసెంబ్లీలో పెడతాం**

తిరుమల లడ్డూ కల్తీకి సంబంధించి వాస్తవాలన్నీ రేపు అసెంబ్లీలో పెడతామని అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్?లో మంత్రి నారా లోకేశ్ చెప్పారు. దేవదేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగానే బయటపెడతామని అన్నారు. అసెంబ్లీకి రమ్మని ఎవ్వరూ బొట్టుపెట్టి పిలవరని ఎద్దేవాచేశారు. సభకు రావటం సభ్యులుగా వారి బాధ్యత అని గుర్తుచేశారు. దేవుడిని కూడా వైఎస్సార్సీపీ రోడ్డు మీదకు తీసుకురావవటం బాధాకరమైన విషయమని మండిపడ్డారు. దేవుడి ఫొటోలతో చట్టసభల్లో ర్యాలీలు ఆక్షేపణీయమని మంత్రి లోకేశ్ అన్నారు.

**అదే తీరు**

మరోవైపు శాసనమండలిలో వైఎస్సార్సీపీ తీరు మారలేద. హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ ద్వారా టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై శాసన మండలిలో చర్చించాలని మండలిలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు వరుసగా ఐదో రోజు ఆందోళనకు దిగారు. ఇవాళ సభలో చర్చించాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు వరుసగా ఐదోరోజు వాయిదా తీర్మానం ఇవ్వగా దాన్ని మండలి ఛైర్మన్ తిరస్కరించారు. ప్లకార్డులు పట్టుకుని పోడియంను చుట్టు ముట్టి వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఆందోళనల మధ్యే ప్రశ్నోత్తరాలను మండలి ఛైర్మన్ చేపట్టారు. వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళన ఉధృతం చేయడం, సభలో గందరగోళం నెలకొనడంతో సభను కాసేపు వాయిదా వేశారు. వరుసగా ఐదు రోజుల పాటు సభా కార్యకలాపాలు నిలిచిపోవడం, సభలో వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళన చేస్తున్న దృష్ట్యా సభా కార్యకలాపాల నిర్వహణ కోసం మండలి బీఏసీ సమావేశమైంది. ఛైర్మన్ కొయ్యే మోషను రాజు అధ్యక్షతన సమావేశంలో సభలో ప్రజా సమస్యలపై చర్చించే విషయమై కూటమి, వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు చర్చించారు.

## వైసీపీకి తలనొప్పిగా స్లోగన్

**విజయవాడ**

సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం? ఇది సిగరెట్ ప్యాకెట్ పైనే ఉంటుంది. చాలామందిని ఆలోచింపజేస్తుంది కూడా. అయితే సిగరెట్ కు ఎడిక్ట్ అయినవారు మానుకో లేరు కానీ.. ఈ స్లోగన్ చదివిన వారు మాత్రం కాస్త దూరంగానే ఉంటారు. అయితే రాజకీయంగాను ఇప్పుడు అదే స్లోగన్ వినిపిస్తోంది. సాధారణంగా పొలిటికల్ స్లొగన్స్ బలంగా వెళ్తాయి ప్రజల్లోకి. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి విషయంలో.. రావాలి జగన్.. కావాలి జగన్ అనే స్లోగన్ బలంగా వెళ్ళింది ప్రజల్లోకి. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు దోహద పడింది. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అనే నినాదం తో ముందుకు వెళ్ళింది తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో. ఘనవిజయం సొంతం చేసుకుంది. పొలిటికల్ స్లొగన్స్ తో పాటు రాజకీయ పార్టీల పాటలు ఇప్పుడు చాలా ప్రభావితం చేస్తున్నాయన్నమాట.మరోవైపు తాజాగా ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఒక పొలిటికల్ స్లొగన్ ను బయటకు తీశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఆరోగ్యానికి హానికరం అనే ట్యాగ్ ను జత చేశారు. ఈ రాష్ట్రానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హానికరం అన్న మాట అనేసారు. అది ఇప్పుడు టిడిపి కూటమి శ్రేణుల్లోకి బలంగా వెళ్ళింది. తటస్థులతో పాటు వైసిపి వ్యతిరేకులకు ఎంతగానో ఆకర్షిస్తోంది ఈ నినాదం. వైసిపి హయాంలో.. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి సైకో అని వ్యాఖ్యానించారు. వైసీపీ నుంచి అనుకున్న స్థాయిలో దీనిపై రియాక్షన్ రాలేదు. క్రమేపి ఈ సైకో అనే పదం కూటమి పార్టీల వాడుక అస్త్రంగా మారిపోయింది. సామాన్యులు సైతం సైకో నినాదంతో వైసిపి చర్యలను తప్పుపట్టేవారుజగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్ల పాటు వెనక్కి వెళ్ళిపోయింది అనే మాట కూడా ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరుగున పడేసారన్న విమర్శ ఉంది. అప్పట్లో బీజేపీ నేత పురందేశ్వరి జగన్ చేసిన అప్పులను ప్రస్తావించారు. పెద్ద ఎత్తున విమర్శలు చేయడంతో.. అప్పుల ప్రభుత్వం అన్న నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్ళిపోయింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎక్కువగా డ్యామేజ్ చేసేది ఈ స్లొగన్స్. తాజాగా పయ్యావుల కేశవ్ చేసిన.. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే నినాదం కూడా.. ఓ రేంజ్ లో ప్రభావం చూపడం ఖాయం అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా వేరుకొండ దుర్గాప్రసాద్.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఫిబ్రవరి 23.:** భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా కార్యవర్గ స భ్యునిగా వేరుకొండ దుర్గాప్రసాద్ నియమితులయ్యారు. పాలకొల్లుకు చెందిన వేరుకొండ దుర్గాప్రసాద్ గతంలో బీజేపీలో పలు పార్టీ పదవులు అంకితభావంతో నిర్వహించి పేరు పొందారు. బిజెపి నర్సాపురం పార్లమెంటు మీడియా కన్వీ నర్ గా, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ , పాల కొల్లు లో పార్టీ సభ్యత్వ నమోదు ఇన్ ఛార్జ్ గా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా పదవులు నిర్వ హించారు. స్థానిక శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ పాలక మండలి సభ్యునిగా సేవ లందించారు ప్రస్తుతం హృదయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తు న్నారు. వేరుకొండ దుర్గాప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమితులయినందుకు పలు వురు బిజెపి నాయకులు హర్షం వెలిబుచ్చారు. తనను జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియ మించిన జిల్లా కమిటీ, పట్టణ కమిటీ లకు దుర్గా ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా జిల్లాలో బిజెపి పటిష్టతకు పార్టీ జిల్లా కమిటీ తో కలిసి శక్తీ వంచన లేకుండా కృషి చేస్తానని అయన తెలిపారు.

# దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేయండి.



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి = 23( యస్ భాస్కర్ రిపోర్టర్ ) :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అంజనం దేవరాజు కలెక్టర్ గారిని కోరారు 20 సంవత్సరాలుగా దివ్యాంగులకు బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడంలో పాలకులు ప్రభుత్వ అధికారులు మాపై వివక్షత చూపుతున్నారని రోస్టర్ పాయింట్ ఆధారంగా చేసుకుని దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదని ఆయన కలెక్టర్ గారికి ముందు ఆవేదన వ్యక్తం చేశారు కలెక్టర్ గారు మాట్లాడుతూ దివ్యాంగులకు బ్యాక్లాగ్ పోస్టుల విషయంలో న్యాయం జరిగేలా చూస్తామని ఏడి గారితో ఫోన్లో మాట్లాడి దివ్యాంగులకు ఆమె సరి చెప్పడం జరిగింది ఈ విషయం పట్ల దివ్యాంగుల జేఏసీ కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వికలాంగుల నాయకులు రమణ సుబ్బరాయుడు పాల్గొన్నారు

# బావిలో పడి ఏడేళ్ల బాలుడు మృతి.



**కోవెలకుంట్ల( అవుకు ) పిబ్రవరి =23 (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** బనగానపల్లె నియోజకవర్గ అవుకు మండలంలోని సంగపట్నం గ్రామంలో పెను విషాధం చోటు చేసుకుంద్ది ఏడేళ్ల బాలుడు రుషికేశ్ ప్రమాదవశాత్తు బావి లో పడి మృతి చెందాడు అదివారం స్కూల్ కు హలిడే కావడంతో ఇంటివద్ద ఆడుకుంట్టు ఇంటివద్ద ఓపురాతన ఉండే బావి లో పడ్డాడు తల్లి దండ్రులు సూచి బావినీటిలో ఉన్న బాలున్ని బయటకు తీసి ఆస్పత్రికి తరలింస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయినంట్ట వైధ్యులు దృవీకరించారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమేదు చేసి ధర్యప్తు చేస్తున్నారు

# రంగాపురంలో వైభవంగా గ్రామ దేవత 'ముత్యాలమ్మ' కొలుపులు

ఆదివాసీ సంప్రదాయం ఉట్టిపడేలా ప్రత్యేక పూజలు

తరలివచ్చిన భక్తులు..మొక్కుల సమర్పణ





**ఎటపాక, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం రంగాపురం గ్రామంలో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు వెల్లివిరిశాయి. గ్రామ దేవత ముత్యాలమ్మ కొలుపులు సోమవారం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. ఏటా ఆనవాయితీగా వచ్చే ఈ వేడుకను గ్రామస్తులందరూ ఐకమత్యంతో పండుగ వాతావరణంలో నిర్వహించుకున్నారు.

**సంప్రదాయబద్ధంగా పూజలు :** పండుగకు ముందే గ్రామ పెద్దలు సమావేశమై ముహూర్తాన్ని నిర్ణయించి, ఇంటింటికీ చందాలు సేకరించి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుంచే గ్రామ దేవత ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొంది. ఆదివాసీ ఆచారాల ప్రకారం వేటపోతులు, కోడి పుంజులతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ పాడి పంటలు చల్లగా ఉండాలని, గ్రామాన్ని ఏ ఇబ్బందులు రాకుండా చూడాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు తమ పురాతన ఆచారాలను ప్రతిబింబించేలా వ్యవహరించారు. మహిళలు, యువత, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో పండుగకు అదనపు శోభను తీసుకువచ్చారు. కులమతాలకు అతీతంగా ఊరంతా ఏకమై విందు వినోదాలతో గడిపారు. ఏటా ఈ కొలుపులు నిర్వహించడం వల్ల గ్రామానికి శుభం కలుగుతుందని ఇక్కడి ప్రజల గట్టి నమ్మకం. గ్రామంలో ఎటు చూసినా ఆధ్యాత్మిక శోభ, బంధుమిత్రుల కోలాహలంతో రంగాపురం పులకించిపోయింది.

# అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం వేతనం పెంచాలి.

సిఐటియు





**కోవెలకుంట్ల (బనగానపల్లె )( ప్రజా జ్యోతి ఫిబ్రవరి)(యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** బనగానపల్లె పట్టణంలో స్థానిక ఎంపీడీవో ఆఫీసు ముందర అంగనవాడి టీచర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ ,సిఐటియు ఆధ్వర్యంలో కనీస వేతనం ఇతర డిమాండ్స్ అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ టి యు జిల్లా నాయకులు ఎం సుధాకర్, జె వి సుబ్బయ్య ,అంగ నవాడి ప్రాజెక్టు అధ్యక్ష ,కార్యదర్శులు వెంకటలక్ష్మి, రోజా రమ ణి గారు మాట్లాడుతూ గతంలో వేతనాలు మరియు ఇతర డి మాండ్స్ పరిష్కారం చేయాలని 42 రోజుల పాటు అంగ న్వాడీలు నిరవధిక సమ్మె నిర్వహించడం జరిగింది. గత ప్రభు త్వం వేతనాల విషయంలో పట్టించుకోకపోవడంతో ప్రతి పక్షంలో ఉన్న కూటమి ప్రభుత్వం అంగన్వాడీలు చేసే న్యాయ మైన డిమాండ్ల కోసం మీ హామీలు అధికారంలోకి వస్తానే పరిష్కారం చేస్తామని తెలిపారు. ప్రస్తుత అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పైబడిన అంగనవాడిలా డిమాండ్లను పరిష్కారం చేయలేదని తక్షణమే ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా వేతనాలు పెంచాలని మరియు ఇతర డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి యూనియన్ నాయకులు రేణుక ,శ్రీదేవి ,పద్మావతి ,సుజాత, పర్వీన్ ,వరలక్ష్మి ,సుకన్య, రామేశ్వరి ,చంద్రకళ,భాగ్యలక్ష్మి, దైనమ్మ, శశికళ, సుబ్బమ్మ, నాగ కుమారి, శశికళ మరియు అంగన్వాడీలు ప్రాజెక్టు పరిధిలో టీచర్లు పాల్గొన్నారు.

# అర్జీలు స్వీకరించారు, పరిష్కారం ఎప్పుడో?

రెవెన్యూ క్లినిక్ సదస్సులో 70 వినతులు

**దువ్వూరు,ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలు త్వరిగతిన పరిష్కరించడానికి సోమవారం దువ్వూరు తహసీల్దార్ సంజీవ రెడ్డి,జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ ఆధ్వర్యంలో రెవెన్యూ క్లినిక్ సదస్సు నిర్వహించారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ వివాదాలు, రికార్డుల అప్డేట్, పట్టాదారు పాస్పుస్తకం, రీసర్వే వంటి సమస్యలను పరిష్కరించడం దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ రెవిన్యూ క్లినిక్ సదస్సులో 70 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి,రి సర్వే ఉప తహసీల్దార్ కరీముల్లా,ఉప తహసీల్దార్ వేణు గోపాల్, ఆర్ఐ జాన్సన్ మరియు వివిధ శాఖల అధికారులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# పోరుమామిళ్లలో రైతు బజార్ ఏర్పాటు చేయాలి

జాయింట్ కలెక్టర్ కు బద్వేల్ AMC చైర్మన్ సుప్రజ విన్నపం...





**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల పట్టణంలో రైతులకు, వినియోగదారులకు వెసులుబాటు కల్పించేలా రైతు బజార్ను ఏర్పాటు చేయాలని కోరుతూ బద్వేల్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ సుప్రజ కడప జాయింట్ కలెక్టర్ (జేసీ) గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. కేంద్రబిందువుగా పోరుమామిళ్ల పట్టణం చుట్టుపక్కల ఉన్న కాశినాయన, కలసపాడు, మరియు బి.కోడూరు మండలాలకు ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉంది. రైతులకు మేలు ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఉప మార్కెట్ యార్డ్ (సబ్-మార్కెట్ యార్డ్) ప్రాంగణంలోనే రైతు బజార్ను కూడా ఏర్పాటు చేస్తే, స్థానిక రైతులకు తమ పంటను నేరుగా అమ్ముకునే అవకాశం కలుగుతుందని ఆమె వివరించారు. అధికారుల స్పందన: ఈ ప్రతిపాదనపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండేలా పోరుమామిళ్లలో రైతు బజార్ ఏర్పాటు చేయడం వల్ల అటు రైతులకు గిట్టుబాటు ధర, ఇటు ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన కూరగాయలు లభిస్తాయి. సుప్రజ AMC చైర్మన్. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట బీజేపీ నాయకులు రామసుబ్బారెడ్డి, నాగేంద్ర, రమణాచారి, శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల కనీస వేతనం రూ. 26,000 చేయాలి:

సిఐటియు డిమాండ్



**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 23( ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల పట్టణం లో ఈనెల 23 ,24 ఏపీ అంగన్ వర్కర్స్ తమ సమస్యల పరిష్కారం కొరకు దీక్షలు జయప్రదం చేయాలి. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు కనీస వేతనాలు 26,000 కల్పించాలి .సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవ ప్రసాద్ 23/2/2026వ తేదీ ఉదయము 11 గంటలకు స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు ఆధ్వర్యంలోతమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు కనీస వేతనాలు 26,000 పెంచాలని పోరుమామిళ్ల ఎమ్మార్వో ఆఫీస్ ముందు 23వ తేదీన సోమవారము దీక్షలు ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవ ప్రసాద్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పోరుమామిళ్ల ప్రాజెక్టు సహాయ కార్యదర్శి జ్యోతమ్మ ఇరువురు సంయుక్తంగా మాట్లాడుతూ ఏపీ అంగడి వర్కర్స్ హెల్పర్స్ అయినటువంటి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఐసీడీస్ ఆఫీసు ముందు ఎమ్మార్వో ఆఫీసుల ముందు ఈరోజు నుంచి ఈ నెల 24 తేదీ వరకు తమ న్యాయమైన సమస్యలు, కనీస వేతనాలు 26 వేల రూపాయలు జీతం పెంచాలని. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 8 సంవత్సరలుగా జీతాలు పెంచని తీరుపై దీక్షలు ప్రారంభమైనాయి అని వారన్నారు గత ప్రభుత్వము వైయస్సార్ పార్టీగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంగన్వాడీ ఉద్యోగులు 42 రోజులుగా ఎంతో ఓర్పుతో తమ కష్టాలన్నీ తీరుతాయని ప్రభుత్వం జీతాలు పెంచుతాదని సమ్మెలో కెళ్ళి తమ బాధను ప్రభుత్వానికి విన్నవించుకుంటే ఆ ప్రభుత్వము జీతాలు పెంచక అంగన్వాడి వాళ్ళ పైన దుర్మార్గంగా లాటి చార్జీ చేపియడము జైలుకు పంపేయడం ఎన్నెన్నో దుర్మార్గాలు చేసినటువంటి ప్రభుత్వం వైయస్సార్ పార్టీఅనీ, ఆ పార్టీని విమర్శిస్తూ అప్పుడు ప్రతిపక్షం లో ఉన్నటువంటి టిడిపి బిజెపి జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి అంగన్వాడీల దీక్షలు సమ్మెలోకి వచ్చి మేమున్నామంటూ భరోసా ఇచ్చి ఓట్లు దండుకొని కుర్చీ ఎక్కి రెండు సంవత్సరాలైనా కూటమి పార్టీ వచ్చి ఈరోజు రెండు సంవత్సరాలు అయినా గాని ప్రభుత్వం వచ్చి ఏ ఒక్క రూపాయి పెంచకుండా దోబూచులాడుతుందని వారు అన్నారు గత ప్రభుత్వాలు పెంచలేదని మేము పెంచుతామని ప్రగల్బాలు అలికినటువంటి ఈ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని వారన్నారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వము అంగన్వాడీ వర్కర్లకు న్యాయమైనటువంటి డిమాండ్లను పరిష్కారం చేసి వాళ్ళకు కనీసం వేతనాలు కల్పించి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి వాళ్లకు భద్రత కల్పిస్తే ఈ కూటమి ప్రభుత్వానికి భవిష్యత్తు ఉంటుందని లేని పక్షం అయితే గత ప్రభుత్వానికి పట్టినగతి ఈకూటమి ప్రభుత్వనికి 2029లో పడతాది అనీ ఈరోజు ఈ సందర్భంగా వారు అన్నారు అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని, జీతాలు పెంచాలని, పిఏడీఏలు చాలా కాలం నుంచి రాలేదని కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని పౌష్టిక ఆహార నాణ్యత పెంచాలని, హాస్టళ్లకు హై స్కూల్ లకు సంబంధించినటువంటి పిల్లలకు మాత్రమే ఎంత సన్న బియ్యం ఇవ్వడం అంగన్వాడి పసిపిల్లలకు దుడ్డు బియ్యం ఎంత దుర్మార్గము అని వారన్నారు. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వము అంగన్వాడి వర్కర్ల పైన గౌరవంతో వారికి అడిగినటువంటి కనీస వేతనాలు రూపంగా జీతాలు పెంచాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాలవీరయ్య, కుసులూరు రవి, విజయమ్మ జ్యోతిమ్మ,ఫాతిమా,రవణమ్మ, కాశమ్మ, దస్తగిరిమ్మ. అభినందనలతో.... యన్ భైరవ ప్రసాదు సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు

# ఎన్నికల వాగ్దానం మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలి

### భూమి లేని కౌలు రైతులకు రావాల్సిన సుమారు రూ॥ 3,500 కోట్ల బకాయిలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలి

### ఏపీ రైతు సంఘం డిమాండ్



**మదనపల్లి ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు సయ్యావుల కేశవ్ గారు ఫిబ్రవరి 14న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రైతాంగాన్ని, ముఖ్యంగా కౌలు రైతులను తీవ్ర నిరాశకు గురిచేసింది. మొత్తం రూ॥ 3.33 లక్షల కోట్ల బడ్జెట్లో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు కేవలం రూ॥ 53,752 కోట్లు మాత్రమే కేటాయించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉంది. ఈ మొత్తం బడ్జెట్లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు 50% కేటాయించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప అన్నారు.ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు కేంద్ర రాష్ట్ర బడ్జెట్ లో రైతాంగాన్ని అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ సోమవారం ఏపీ రైతు సంఘం నాయకులు మదనపల్లి మండల తహాశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ' పథకానికి గతంలో రూ॥ 9,400 కోట్లు ఉండగా, ప్రస్తుతం రూ॥ 6,660 కోట్లకు తగ్గించారని రాష్ట్రంలో మెజారిటీ భూములు సాగు చేస్తున్న కౌలు రైతుల ప్రస్తావనే ఈ బడ్జెట్లో లేకపోవడం గమనార్హం అన్నారు.వడ్డీ రాయితీకి రూ॥ 2,000 కోట్లు అవసరమైతే కేవలం రూ॥ 250 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి రూ॥ 3,000 కోట్లు అవసరమైతే కేవలం రూ॥500 కోట్లు మాత్రమే కేటాయించారు. ఉచిత పంటల బీమాను ఎత్తివేయడం, ప్రకృతి విపత్తుల సహాయ నిధికి నిధులు సున్నాగా ఉశీడటంవల్ల రైతులు అభద్రతకు గురవుతున్నారు.పశుసంవర్ధక, మత్స్య, ఆక్వా, సెరికల్చర్ వంటి ఉపాధినిచ్చే రంగాలకు ఆశించిన ప్రాధాన్యత లభించలేదు.రాష్ట్ర మొత్తం బడ్జెట్లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు 50%, వ్యవసాయరంగానికే ప్రత్యేకంగా కనీసం 10% నిధులను కేటాయించాలని కోరారు.గత మరియు ప్రస్తుత సంవత్సర అన్నదాత సుఖీభవ పథకం బకాయిలు సుసుమారు రూ॥ 27,500 కోట్లు తక్షణమే విడుదల చేయాలి.భూమి లేని కౌలు రైతులకు రావాల్సిన సుమారు రూ॥ 3,500 కోట్ల బకాయిలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలి.ఎన్నికల వాగ్దానం మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలి.ధరల స్థిరీక రణకు రూ॥ 3,000 కోట్లు, వడ్డీ రాయితీకి రూ॥ 2,000 కో ట్లు మరియు ఉచిత పంట బీమాకు రూ॥ 2,000 కోట్లు కేటా యించాలి.మైనర్ ఇరిగేషన్ పనులకు కనీసం రూ॥ 5,000 కోట్లు కేటాయించాలి. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి. నిర్వాసితుల సమస్యలు పరి ష్కరించేందుకు నిధులు కేటాయించాలి.ఆత్మహత్యలు చేసు కున్న రైతు కుటుంబాలకు తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లిం చి వారిని ఆదుకోవాలి.కేంద్ర బడ్జెట్లో వ్యవసాయరంగానికి నిధు లు పెంచేలా ఒత్తిడి తేవాలి.రాష్ట్రానికి వెన్నెముకైన రైతాంగం ఆర్థికంగా కుంగిపోకుండా ఉండాలంటే ప్రభుత్వం ఈ అం శాలను పునఃపరిశీలించి, బడ్జెట్లో మార్పులు చేయాలని కోరా రు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి, మండల కార్యదర్శి రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం తో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి:

### సిఐ మహానంది

### విద్యతోనే భవిష్యత్తు నిర్మాణం:జయన్న



**గుంతకల్లు ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 23:** ఉరవకొండ పట్టణంలో ఉన్న శ్రీసాయి టుట్యోరియల్స్ లో పదవతరగతి విద్యార్థులకు సరస్వతి పూజ డైరెక్టర్ రాము అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఉరవకొండ సర్కిల్ ఇన్స్పెక్ట ర్ (సిఐ) మహానంది, జూనియ ర్ కళాశాల ప్రిన్సిపాల్ షాషా వలి, జిల్లా మత్స్యశాఖ అధికా రి పెదబాబు నాయక్, గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సిఐ మహానంది మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చి సమాజం గర్వపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వాళ్ళ తల్లిదండ్రులు కు సన్మానం చేసి బహుమతి కూడా ఇస్తానని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం జయన్న మాట్లాడుతూ పరీక్ష సమయంలో ఒత్తిడి కి లోను కాకుండా ప్రణాళిక బద్ధంగా చదువుకొని మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులు కు మరియు ఉపాధ్యాయులు కు మరియు మీ పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు వజ్రకరూరు మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ప్రపంచాన్ని శాసించే ఆయుధం చదువు కు మాత్రమే ఉంది. విద్యే మనిషిని భగవంతుణ్ణి, భాగ్యవంతుణ్ణి మహానుభావుడు ను చేస్తుంది. ఈ పోటీ ప్రపంచంలో రాణించ డానికి పాఠ్య పుస్తక జ్ఞానం తో పాటు కొత్త ఆలోచనలతో, కొత్త నైపుణ్యాల తో ముందుకు రావాలని సూచించారు.సంస్థ డైరెక్టర్ రాము మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథుల చేతులు మీదుగా బహుమ తులు ప్రధానం చేయిస్తామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మధు, కుమార స్వామి, పురుషోత్తం, రామాంజనేయులు, సంస్థ అధ్యాపకులు విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులు

### పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం లో భారీగా బెల్ట్ షాపులు

### విషయం పోలీస్, ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు దృష్టికి

### గండి పోచమ్మ ఆలయ ప్రాంగణంలో భారీ స్థాయిలో మద్యం అమ్మకాలు



**ఫిబ్రవరి 23: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** ఈ సంఖ్యను మరింత పెంచుకునేందుకు, భారీగా ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు కొంతమందికి తాయిలాలు అందచేస్తున్నారు..బెల్ట్ షాపుల అక్రమ వ్యాపారంపై ఇప్పటికే గత కొంతకాలంగా దేవి పట్నం, రంపచోడవరం,గంగవరం, మారేడుమిల్లి, అడ్డతీగల,రాజోమ్మంగి, వై రామవరం మండలలలో భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారు.

# అక్రమ ఎర్రమట్టి తవ్వకాలను తక్షణమే నిలుపుదల చెయ్యాలని జిల్లా కలెక్టర్ కి సీపీఎం వినతి.



**ఫిబ్రవరి 23: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ : ,** రంపచోడవరం, మండలాలలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజన ప్రాంతంలో ఎర్ర మట్టి తవ్వకాలు విచ్చలవిడిగా రాత్రిపూట జెసిబి లతో తవ్వి, టిప్పర్లతో మైదాన ప్రాంతానికి తరలిస్తున్న విషయం తెలిసిన కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనీ . గత కొద్ది రోజులుగా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట పంచాయితీ పెద్ద రమణయ్యపేట సమీపంలోనూ, అలానే రంపచోడవరం మండలం పోక్స్ పేట సమీపంలోనూ ఎర్ర మట్టి తవ్వకాలు జోరుగా జరుగుతున్నాయని సీపీఎం పార్టీ ఆరోపించింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల.వాణిశ్రీ,కంభం శాంతిరాజు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఆదివాసీ చట్టలకు విరుద్ధంగా ఎర్రమట్టి అక్రమ రవాణా మైదాన ప్రాంతాలకు జోరుగా తరలిస్తున్నారని, ఈ అక్రమ రవాణా జరుగుతున్నట్లుగా అధికారులకు తెలిసినప్పటి కూడా, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనీ . గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి సంపదను 1/70 చట్టానికి విరుద్ధంగా అక్రమంగా మైనింగ్ మాఫియా విచ్చలవిడిగా దోసుకుపోతుంటే దానిని కాపాడాల్సిన అధికారులు మాత్రం చోద్యం చేస్తున్నారని వారు హెద్దెవా చేసారు. అడ్డగోలుగా గిరిజన ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా దేవీపట్నం మండలం, పెద రమణయ్యపేట, మరియు రంపచోడవరం మండలం ఫోక్స్ పేటలో జరుగుతున్న ఎర్రమట్టి తవ్వకాలను తక్షణమే నిలుపుదల చేయాలనీ ఈ రోజు జిల్లా కలెక్టర్ గారికి సీపీఎం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో పిర్యాదు చేయడం జరిగింది. అంతేకాకుండా దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి ఎటువంటి అనుమతులు లేకుండా గిరిజన చట్టాలకు విరుద్ధంగా జోరుగా సాగుతున్న అక్రమ ఎర్రమట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ , వారికి సహకరిస్తున్న బాధ్యులైన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలనీ ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధితో అభాగ్యులకు ఆరోగ్య భరోసా

### నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్

### దరఖాస్తులను స్వయంగా పూర్తి చేస్తున్న తెదేపా మండల నేతలు



**ఎటపాక, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని, ఆర్థికంగా చితికిపోయిన నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ఒక వరమని తెలుగుదేశం పార్టీ మండల నేతలు పేర్కొన్నారు. ఎటపాక మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 10 కుటుంబాలకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను సోమవారం మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి కణితి మధు గన్నవరం గ్రామంలో స్వయంగా రాసి పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో వైద్య ఖర్చుల భారం తగ్గుతోందని తెలిపారు. ఇటీవల కాలంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా 111 కుటుంబాలకు సుమారు 78 లక్షల 48 వేల రూపాయల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందించడం జరిగిందని గుర్తు చేశారు.కార్యకర్తలకు, ప్రజలకు నిరంతర ప్రతి చిన్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగానే ఆమె తక్షణమే స్పందిస్తున్నారని నేతలు కొనియాడారు. "ఒకవైపు నియోజకవర్గ అభివృద్ధి, మరోవైపు పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఎమ్మెల్యే నిరంతరం శ్రమిస్తున్నారు. ఆమె పనితీరు అందరికీ స్ఫూర్తిదాయకం" అని వారు పేర్కొన్నారు. ఎటపాక మండలంపై ఎమ్మెల్యే చూపిస్తున్న ప్రత్యేక అభిమానంతో ఇప్పటికే ఎన్నో కుటుంబాలకు ఆర్థిక సాయం అందిందని, రానున్న రోజుల్లోనూ ఇదే సహకారం కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# ఎల్.ఎల్.సి కాలువ మరమ్మతు పనులలో నాణ్యత పాటించాలి

### తుంగభద్ర బోర్డు ఎస్ఈ నారాయణ నాయక్

### దిగువ కాలువ మరమ్మత్తు పనులు పరిశీలన



**హోళగుంద ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి న్యూస్:-** మండల పరిధిలోని వందవాగిలి గ్రామం నుండి హెబ్బటం వరకు ఎల్ ఎల్ సి కాలువపై జరుగుతున్న మరమ్మతు పనులను నాణ్యతతో పూర్తి చేయాలని తుంగభద్ర బోర్డు ఎస్ఈ నారాయణ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన కాల్వపై జరుగుతున్న మరమ్మత్తు పనులను ఎస్ డి ఓ సురేష్,ప్రవీణ్ కుమార్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. పనులు నిర్వహిస్తున్న ఎస్ఆర్సి కన్స్ట్రక్షన్స్, మరియు ఏవీఆర్ కన్స్ట్రక్షన్స్ సిబ్బందితో ఆయన మాట్లాడి పనుల నాణ్యత మరియు విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్సి కన్స్ట్రక్షన్ సిబ్బంది రమేష్, ఏబీఆర్ కన్స్ట్రక్షన్స్ సిబ్బంది రామకృష్ణ, శివారెడ్డి, బోర్డు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టుకు గండి,ప్రమాదపు గండి



**దువ్వూరు,ఫిబ్రవరి23 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలి వద్ద ప్రొద్దుటూరు పోయే రహదారి లో డ్రైనేజీ కల్వర్టుకు మళ్ళీ రంధ్రం ఏర్పడింది. పలు వార్త పత్రికలలో ప్రచురితంను చూసి స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు ఈ నెల 18వ తేదీన గుంతను పుడ్చారు.మరల యధావిధిగా గోతి ఏర్పడింది.వీటిని పూర్తిగా తొలగించి నూతన కల్వర్ట్ ఏర్పాటు చేసి,శాశ్వత పరిష్కారం చేస్తే బాగుంటుందని వాహనదారులు వాపోతున్నారు.

# అంగన్వాడి వర్కర్ల రిలే నిరాహార దీక్షలు



**ఫిబ్రవరి 23: ప్రజా జ్యోతి రిపోర్టర్ : బి లోకేష్ :** రంపచోడవరం: రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం కొరకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కంభం శాం తి రాజు మొదటి రోజు ప్రాజెక్టు స్థాయి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా దీక్షాల్ని ఉద్దేశించి కంభం, శాంతిరాజు మాట్లాడుతూ రంపచోడవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని, ఏళ్ల తరబడి చాలీసాలని వేతనాలతో అంగన్వాడి వర్కర్లు పనిచేస్తున్నారని, అధిక పని భారం వల్ల పూట గడవని పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల ప్రకారంగా నెలకు 26 వేల రూపాయలు కనీస వేతనంగా ఇవ్వాలని న్యాయస్థానాలు చెప్తున్నప్పటికీ అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వమైనా అమలు చేయడంలో విఫలమైతుందని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై ప్రాజెక్టు స్థాయి చేపట్టిన రిలే దీక్షలు సందర్భంగా అంగనవాడి బడులకు అంతరాయం కలగకుండా అంగనవాడి ఆయాలతో కలిసి విధులు నిర్వహిస్తూ రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరాహార దీక్షల సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంపచోడవరం మండల కన్వీనర్ తీగల శ్రీనివాస్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి కారం, రామలక్ష్మి, ప్రాజెక్టు నాయకులు సింగారమ్మ, కె బుల్లియమ్మ ,కోసు బుజ్జమ్మ, సూర్యావతి, కే లక్ష్మి, తదితరులు అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాల ఘన నివాళులు



**ఫిబ్రవరి 23: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు టి.రత్నబాయి,మాజీ ఎంపీ,ఎమ్మెల్సీ,జీ.సి.సి చైర్మన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కారం సావిత్రి,మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి,బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి,వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ శరభవరం,దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర,సీతపల్లి గడి బాపనమ్మ తల్లి గుడి మాజీ చైర్మన్ పండా బాబి,ఎంపీటీసీ కారం శేషాయమ్మ,ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి

## రెవెన్యూ అధికారులకు తెలుగుదేశం పార్టీ నాయకులు విజ్ఞప్తి.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 23. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. భీం పోలు. గుమ్మ కోట. గరుగుబిల్లి. రొంపల్లిఎన్. ఆర్.పురం గ్రామ పంచాయతీల పరిధి గిరిజన గ్రామాల్లో గల ప్రభుత్వ భూములు వందలాది ఎకరాలు భూ కబ్జాదారులు కబ్జా చేసి క్రయ.విక్రయాలు జరుపుకుంటున్నారని ప్రభుత్వ భూములను కాపాడవలసిన బాధ్యత స్థానిక మండల శాఖ అధికారులు దేన్నని అధికారులు స్పందించి కబ్జాకుగురైన ప్రభుత్వ భూములను స్వాధీన పరుచుకుని పేద గిరిజనులకు పంపిణీ చేయాలని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులుమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సో వెరీ సుబ్బారావు. ఉపాధ్యక్షుడు మజ్జి భీమరాజు. తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వి. శంకర్రావు పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిబాబు. సోమవారం నాడు అనంతగిరిలో విలేకరులకు తెలిపారు.ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న అనంతగిరి మండల రెవెన్యూ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ఐదు పంచాయతీల్లో గల భూములను గుర్తించి కాపాడవలసిన బాధ్యత అధికారులు దేనని నాయకులు గుర్తు చేశారు. ఇప్పటికే వందలాది ఎకరాల భూములు భూ కబ్జాదారుల చేతిలో ఉన్నాయని సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో మండల తెలుగుదేశం పార్టీ కమిటీ పర్యటించి వాస్తవాలను ప్రజల ద్వారా వాస్తవాలు తెలుసుకొని ప్రభుత్వానికి ఫిర్యాదు రూపంలో తెలియజేయడం జరుగుతుంది నాయకులు అన్నారు.

# తలశిల చంద్రశేఖర్ మరణం పట్ల తమ్మినేని సీతారాం ప్రగాఢ సానుభూతి



**విజయవాడ, ప్రజాజ్యోతి న్యూస్:**వైసిపి అధి నేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కార్యక్రమాల నిర్వహణ రూపకర్త తలశిల రఘురామ్ తండ్రి తలశిల చంద్రశేఖర్ ఇటీవల పరమ పదించిన విషయం విధితమే.ఈ నేపథ్యంలో సోమవారం విజయవాడ లో రఘురామ్ నివాసానికి వెళ్లిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం.. దివంగత చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. అనంతరం రఘురామ్ మరి యు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దు ఃఖ సమయంలో ధైర్యంగా నిలబడాలని ఆత్మసె ్థర్యం నింపే మాటలు చెప్పారు.కుటుంబానికి ఎదురైన ఈ అపార లోటును భర్తీ చేయలేని దేనని పేర్కొంటూ, ఇలాంటి కష్టకాలంలో అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.పరామర్శించిన వారిలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ , రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు , సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు రణస్థలం, ఎంపీపీ పిన్నింటి సాయి, రాష్ట్ర ఇంటలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ ,కొత్తూరు మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఆళ్లగడ్డలో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సోమవారం ఉదయం మార్క్‌ఫెడ్ డీఎం హరినాథ్ రెడ్డి, ఏడిఏ విజయ శేఖర్ శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించి శనగ పంటను అమ్మకానికి తీసుకురావాలనుకునే రైతులు ముందుగా సమీపంలోని రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాకు రూ.5,875 చెల్లిస్తూ కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.రైతులు నాణ్యమైన శనగను మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చి ప్రభుత్వ ధరకు విక్రయించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ ఏవోలు కృష్ణ కిషోర్ రెడ్డి, సుమతి, శ్రీనివాస్ రెడ్డి, రంగ నేతాజీ, ప్రమీల,బీసీఎంఎస్ అధికారి ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులు హెల్మెట్ ధరించండి

## రోడ్డు ప్రమాదాలు నివారణే లక్ష్యం

## జర్నలిస్టుల ఉచిత హెల్మెట్ పంపిణీ బ్రోచర్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ జగదీష్

## వచ్చేవారం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిణీ

## మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ:ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి) :** అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలు జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క జర్నలిస్టు మీద ఉంది అని జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించాలన్నదే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని ఎస్పీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ప్రచార పోస్టర్ను జిల్లా ఎస్పీ పి జగదీష్ జిల్లాలోని ట్రైని ఐపీఎస్ అధికారి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి ప్రారంభించారు. జిల్లా పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హెల్మెట్ ధరించాలి, రోడ్డు ప్రమాదాలు నివారించాలి అనే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఇది అన్ని వర్గాలకు స్ఫూర్తినిస్తుందని వర్కింగ్ జర్నలిస్టులందరినీ అభినందిస్తున్నానని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని వాటిని తగ్గించాలని లక్ష్యంతో నో హెల్మెట్ నో పెట్రోల్ అనే కార్యక్రమాన్ని తీసుకున్నామని ప్రజల నుంచి స్పందన బాగున్నదని అది ఇంకా కొనసాగిస్తామని కొంత పని ఒత్తిడితో కొంత నిదానంగా జరుగుతున్నదని ఎస్పీ జగదీష్ అన్నారు. జిల్లాలో సరాసరి రోజుకి 40 నుంచి 50 మంది హెల్మెట్ లేకుండా ఉండడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని అది లేకుండా చూడాలన్నదే తమ ప్రయత్నమని ఎస్పీ జగదీష్ అన్నారు. జిల్లాలోని ప్రజలు యువత అందరూ పోలీస్ శాఖకు సహకరించాలని అందరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అలా చేసినప్పుడే ప్రమాదాలు నివారించవచ్చునని అది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు.వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా అనంతపురం జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేక చొరవ చూపి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి అని ప్రజల్ని చైతన్యవంతులను చేస్తున్న కార్యక్రమానికి వర్కింగ్ జర్నలిస్టుగా మద్దతు ఇవ్వాలనేటువంటి ఉద్దేశంతో మేము కూడా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టు అందరికీ వచ్చేవారం ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ జగదీష్ ని వర్కింగ్ జర్నలిస్టులు యూనియన్ గా అభినందిస్తున్నామని ఈ కార్యక్రమానికి వర్కింగ్ జర్నలిస్టుగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రాబోవు రోజుల్లో కొనసాగిసా్తమని ఎక్కువ జిల్లాల్లో ఉచితంగా హెల్మెట్లు ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పంపిణీ చేస్తుందని వచ్చేవారం అనంతపురం జిల్లా నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని అనంతపురం నగరంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేస్తామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు షాకీర్, వెంకటేష్, రమణారెడ్డి, దాదు నాయక్ జానీ, త్యాగరాజ్ ,వెంకట్ , మురళి, ప్రసాద్ పెద్ద ఎత్తున నగరంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నిరంతరం ఆనందాన్ని, సంతోషాన్ని పొందడం ఎలా?

**ఫిబ్రవరి 23: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్**

**1. కృతజ్ఞత భావం పెంపొందించుకోండి**
ప్రతి రోజు మీకు ఉన్న మంచి విషయాలను గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతతో ఉండాలి మరియు లభించిన వరాలను గుర్తించడం ద్వారా మనసు ప్రశాంతంగా మారి సానుకూల ఆలోచనలు పెరిగి దీర్ఘకాల ఆనందం కలుగుతుంది.

**2. ఆరోగ్యాన్ని కాపాడుకోండి**
ప్రతిరోజూ నడక చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం మరియు తగిన నిద్ర పొందడం ద్వారా శరీరం బలంగా ఉండి మనసు ఉల్లాసంగా మారి ఆనందం సహజంగా పెరుగుతుంది.

**3. నెగటివ్ ఆలోచనలను తగ్గించండి**
సమస్యలపై ఎక్కువగా ఆలోచించకుండా పరిష్కారాలపై దృష్టి పెట్టడం మరియు ప్రతికూల భావాలను నియంత్రించడం ద్వారా మనసు తేలికగా ఉండి సంతోషం నిలకడగా ఉంటుంది.

**4. మంచి సంబంధాలు కొనసాగించండి**
కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతో ప్రేమగా మాట్లాడి సమయం గడపడం ద్వారా ఒంటరితనం తగ్గి మనసుకు ఆదరణ లభించి ఆనందం పెరుగుతుంది.

**5. క్షమించే గుణం అలవరచుకోండి**
మనసులో కోపం మరియు పగను ఉంచుకోకుండా క్షమించడం నేర్చుకుంటే అంతరంగ శాంతి పెరిగి సంతోషం స్థిరపడుతుంది.

**6. ధ్యానం చేయండి**
ప్రతి రోజు కొంతసమయం ధ్యానం చేసి లోతుగా శ్వాస తీసుకోవడం ద్వారా ఆలోచనలు నియంత్రణలోకి వచ్చి మనసు ప్రశాంతంగా మారి ఆనందం పెరుగుతుంది.

**7. హాబీలకు సమయం కేటాయించండి**
మీకు ఇష్టమైన పనులు చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి మనసు సృజనాత్మకంగా మారి సంతోషం సహజంగా పెరుగుతుంది.

**8. చిన్న విజయాలను గుర్తించండి**
చిన్న చిన్న విజయాలను కూడా గుర్తించి ఆనందించడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరిగి జీవితం పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుంది.

**9. ఇతరులకు సహాయం చేయండి**
ఇతరులకు సహాయం చేయడం ద్వారా మనసులో సంతృప్తి పెరిగి అది దీర్ఘకాల ఆనందానికి కారణమవుతుంది.

**10. వర్తమానంలో జీవించండి**
గతాన్ని గురించి బాధపడకుండా భవిష్యత్తుపై అధిక ఆందోళన చెందకుండా ప్రస్తుత క్షణాన్ని ఆస్వాదించడం ద్వారా నిజమైన సంతోషం అనుభవించవచ్చు.

**11. ఆశావాద దృక్పథం పెంచుకోండి**
ఏ పరిస్థితిలోనైనా మంచి కోణాన్ని చూసే అలవాటు పెంచుకుంటే నిరుత్సాహం తగ్గి మనసు బలంగా ఉండి ఆనందం నిలకడగా ఉంటుంది.

**12. స్వీయ గౌరవాన్ని పెంపొందించుకోండి**
మీ విలువను మీరు గుర్తించి మీపై నమ్మకం ఉంచుకుంటే బయటి పరిస్థితులు ఎలా ఉన్నా అంతరంగ సంతోషం తగ్గదు.

**13. ప్రకృతితో సమయం గడపండి**
ప్రకృతిలో నడక చేయడం లేదా ప్రశాంత వాతావరణంలో కూర్చోవడం ద్వారా ఒత్తిడి తగ్గి మనసు ఉల్లాసంగా మారుతుంది.

**14. లక్ష్యాలు పెట్టుకోండి**
స్పష్టమైన లక్ష్యాలు పెట్టుకుని వాటి కోసం క్రమంగా ప్రయత్నించడం ద్వారా జీవితం దిశాబద్ధంగా మారి ప్రతి ముందడుగు ఆనందాన్ని ఇస్తుంది.

**15. స్వీయ నియంత్రణ అలవరచుకోండి**
ఆలోచనలు మరియు భావోద్వేగాలను నియంత్రించడం నేర్చుకుంటే పరిస్థితులు మారకపోయినా మనసు ప్రశాంతంగా ఉండి నిరంతర సంతోషం సాధ్యమవుతుంది.

# జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న దళితులపై దాడులను అరికట్టండి

## ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి జి. ఆనంద్ చైతన్య మాదిగ హెచ్చరిక



**ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** కర్నూలు జిల్లాలో దళితుల పైన ముఖ్యంగా మాదిగలపై దాడులు, హత్యలు రోజు రోజుకు పరంపరంగా కొనసాగుతున్నప్పటికీ అరికట్టడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలం చెందిందని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పి) కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి జి.ఆనంద్ చైతన్య మాదిగ పేర్కొన్నారు. ఆయన ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంజాహల్లి మహదేవ్ మాదిగ తో కలిసి సోమవారం స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం కర్నూలు నగరంలో కందేరి ప్రాంతంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మనోహర్ పైన మరి కొంతమంది మీద బీసీ సామాజిక వర్గానికి చెందిన బెస్త (తెలుగు వారు) విచక్షణ రహితంగా వెంటాడి వేటాడి మారుణాయుధాలతో దాడి చేసి పాశవికంగా హత్య చేయడం హేయమైన చర్య అని దీనిని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి తీవ్రంగా ఖండిస్తోంద న్నారు. పోలీసు యంత్రాంగం ప్రదర్శిస్తున్న ఉదాసీనత వైఖరి వల్లే మాదిగలను రోజురోజుకు చంపుతున్నారని ఆవేదన చెందారు. ఏడాది గడవక ముందే ఆలూరులో లక్ష్మీనారాయణ ను, కర్నూలు నగరంలో సంజన్న ను, తుగ్గలి మండలం బొందిమడుగులలో టి.ఎమ్. రమేష్ మాదిగను నేడు కర్నూలు నగరంలో మనోహర్ ను పొట్టన పెట్టుకున్నారని దుయ్యపడ్డారు. ఆదిపత్య కులాలకు చట్టాలు చుట్టాలుగా మారడంతో, శిక్షలు కఠినంగా లేకపోవడంతో పైగా రాజకీయ అండదండలు వారికే ఉండడంతో హత్యలు పరంపరంగా జరుగుతున్నాయని వీటిని అరికట్టాలి అంటే ప్రభుత్వం తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా తక్కువ సమయంలో శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో జిల్లాలో జరుగుతున్న మాదిగలపై దాడులకు, హత్యలకు నిరసనగా దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అధికార యంత్రంగా యొక్క కళ్ళు తెరిపిస్తామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేంత వరకు ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. అవిశ్రాంతంగా పోరాడుతుందన్నారు. ఇకనైనా అధికారులు దళితులపై దాడులను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోకపోతే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించక తప్పద న్నారు. ప్రజల పక్షాన పోరాడే దళిత నాయకులకు లైసెన్స్ తుపాకీలను రక్షణగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బూదూరు ప్రకాశం మాదిగ, కంబళదిన్నె రాముడు మాదిగ, పాలకుర్తి నాగరాజు మాదిగ, గుడికల్ స్వామిదాస్ మాదిగ, శాంతిరాజు మాదిగ, మాధవరం బ్రిటిష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ప్రొద్దుటూరులో ఘనంగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం.



**ఫిబ్రవరి 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలోని మిట్టమడి మూడవ వీధిలో శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. విశ్వవాసనామ సంవత్సర ఫాల్గుణ శష్టి సోమవారం సందర్భంగా జరిగిన ఈ దివ్య కార్యక్రమానికి పట్టణం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి శివపార్వతుల కళ్యాణాన్ని దర్శించి స్వామివారి ఆశీస్సులు పొందారు.గత ఏడాది నుంచి టీ.శివ స్వామి ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహం, భక్తి భావంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం పుణ్యకాలంలో వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించగా, అనంతరం మంగళవాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా శివపార్వతుల దివ్య కళ్యాణం జరిగింది. భక్తుల “హర హర మహాదేవ” నినాదాలతో ప్రాంతం మార్మోగింది. భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా శివ స్వామి రాయలసీమ చైర్మన్ శ్రీనివాసులు, రాయలసీమ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామిరెడ్డి గార్లకు శాలువా కప్పి సత్కరించి, శివపార్వతుల చిత్రపటాన్ని అందజేశారు. అతిథులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేయడం విశేషం. వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సేవకులు సేవాభావంతో భోజనం వడ్డించారు. అదే విధంగా రాత్రి భక్తి గీతాలతో భజన కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉత్సాహంగా మారనుంది. మొత్తం కార్యక్రమం భక్తి, ఐక్యత, సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబిస్తూ విజయవంతంగా కొనసాగుతోంది.–

# పీజీఆర్ఎస్ అర్జీలకు సమయపాలనతో పరిష్కారం

## -- జేసీ భావన వశిష్ట ఆదేశం

**బాపట్ల ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)ను సమర్థవంతంగా వినియోగించి, అందులో నమోదయ్యే ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట అధికారులను ఆదేశించారు.సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో జేసీకి సమర్పించారు. అర్జీలను స్వయంగా పరిశీలించిన ఆమె, తన పరిధిలో ఉన్న సమస్యలకు తక్షణ పరిష్కార మార్గాలు సూచించారు. వివరణాత్మక పరిశీలన అవసరమైన అంశాలపై సంబంధిత



శాఖాధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.అన్ని మండల తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన జేసీ, పెండింగ్‌లో ఉన్న అర్జీల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. గడువు ముగిసిన అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండకూడదని, ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా స్పందించాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే అధికారుల పనితీరు పారదర్శకంగా, వేగవంతంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మొత్తం 197 అర్జీలు నమోదు కాగా, వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తన పరిధికి అతీతమైన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని జేసీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఆర్వో లవన్న, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎస్. విజయమ్మ, గుంటూరు జెడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు గృహోపకరణాల వితరణ

## పులివెందుల నియోజకవర్గ ప్రగతి రథసారథి వైయస్ భాస్కర్ రెడ్డి!

## మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్

**ఫిబ్రవరి 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : మృదుస్వభావి, సౌమ్యుడు, అందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉండే నిరాడంబరుడు, నిత్యకృషీ వలుడు, పులివెందుల ప్రగతి ప్రదాత వైయస్ భాస్కర్ రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించి, మరింతమంది బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదల, అభాగ్యుల వికలాంగుల ఆశాజ్యోతి గా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఆయన అన్ని విఘ్నాలు వీడి,త్వరలోనే పులివెందుల ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు, భాస్కర్ రెడ్డి జన్మదినశీ పులివెందుల నియోజకవర్గంలోని, ప్రతి కార్యకర్తకు పర్వదినంలాంటిదని, ఆయన సేవాతత్ప రతను అందరూ స్ఫూర్తిగా తీసుకొని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ చైర్మన్ వలెపు వరప్రసాద్ పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నేత వైయస్ భాస్కర్ రెడ్డి 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మలమడుగు హృషికేశవరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల క మ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా విచ్చేసిన వరప్రసాద్, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ తది తరులు భాస్కర్ రెడ్డి జన్మది నోత్సవ కేక్ కట్ చేసి దివ్యాం గులకు అందించారు. అనంత రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జమ్మలమడుగు సీనియర్ నాయకులు, పార్టీ జిల్లా మున్సిపల్ కన్వీనర్ వల్లంబా యి హృషికేశవరెడ్డి ఆర్థిక సహకారంతో 25 మంది దివ్యాంగులకు గృహోపకరణాలైన స్టీల్ క్యారియర్లు ప్లేట్లు వితరణగా అందించారు. ఈ సందర్భంగా కడప ఎంపీ తండ్రి భాస్కర్ రెడ్డి జన్మదిన కానుకగా దివ్యాంగులకు చేయూత నందించిన హృషి కేశవరెడ్డిని పలువురు అభినం



దించారు.ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, వైయస్సార్సీపి దివ్యాంగుల విభాగం నియోజకవర్గ కన్వీనర్ చాగలేటి భాస్కర్, బీసీ విభాగం నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పునర్విక వైద్యం నిమిత్తం శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్స్ విరాళాల సేకరణ




**తాళ్లపూడి, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి న్యూస్ :** వైద్యరంగంలో ప్రజలకు ఉచితంగా వివిధ ప్రాంతాలలో అనేక మెగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి అవసరమైన వారికి కొన్ని రకాల టెస్టులు , మందులను ఉచితంగా అందిస్తున్న శ్రీ సాయిస్ఫూర్తి హాస్పిటల్స్ మరొక అడుగు ముందుకు వేసింది స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (స్మాఫీ)అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న 11 నెలల చిన్నారి పునర్విక అనే బాలిక పుట్టినప్పటినుండి ఎదుగుదల ఎటువంటి స్పందన లేకపోవడంతో చిన్నారి తల్లిదండ్రులు వైద్యులను సంప్రదించడంతో 16 కోట్ల విలువ చేసే ఇంజక్షన్ చేయాలని సూచించారు. 16 కోట్లు భరించే స్తోమత వారికి లేకపోవడంతో కుటుంబ సభ్యులు దాతలు సహాయం కోరడంతో విషయం తెలుసుకున్న శ్రీ సాయిస్ఫూర్తి యాజమాన్యం ముందుకు వచ్చి సిబ్బందితో కలిసి తాళ్లపూడి సాయిబాబా గుడి దగ్గర నుండి ప్రక్కలంక టీ జంక్షన్ వరకు పాదయాత్రగా బయలుదేరి దాతల దగ్గర నుంచి విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాలు తో పాటుగా శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ తరఫున మరికొంత సొమ్మును జతచేసి పాపకు వైద్యం నిమిత్తం వారి తల్లిదండ్రులకు అందజేస్తామని హాస్పటల్ సీఈవో గూడా విజయరాజు, మేనేజింగ్ పార్ట్నర్ లింగంపల్లి సుధీర్ కుమార్ తెలిపారు

# సామాజిక న్యాయ పోరాటోద్యమకారుడు సంత్ గాడ్గే బాబా

## సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు



**హోళగుంద, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి న్యూస్** – సామాజిక న్యాయ పోరాటోద్యమకారుడు,స్వచ్ఛతా ఉద్యమకర్త సంత్ గాడ్గే బాబా అని రజక సంఘం నాయకులు మల్లికార్జున, నాగరాజు, శివ,కళింగ, కరెంటు మల్లికార్జున తదితరులు అన్నారు. సోమవారంహోళగుంద మండల కేంద్రంలో సంత్ గాడ్గే బాబా జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1876 ఫిబ్రవరి 23న మహారాష్ట్ర అమరావతి జిల్లా షెణగావ్ గ్రామంలో రజక కుటుంబంలో జన్మించిన సంత్ గాడ్గే బాబా,సామాజిక సేవలు స్వచ్ఛతా ఉద్యమకర్తగా, సంఘ సంస్కర్తగా ప్రసిద్ధి చెందారని అన్నారు.చీపురుతో వీధులు,కీర్తనలతో మనసులు శుభ్రం చేసిన మహోన్నతుడని కొనియాడారు.డా.అంబేద్కర్‌కు 'గురూజీ' అని పిలిచిన సామాజిక న్యాయ పోరాటోద్యమకారుడు సంత్ గాడ్గే బాబా అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు హనుమేష్,లింగప్ప రాజు,సున్నం వీరేష్, నాగప్ప,హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# చిల్లిగవ్వలేక!..నిలువ నీడలేక!..

## అగ్నిప్రమాద బాధితులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ భరోసా,చేయూత!..

## జె.కె.సి.టి,ట్రస్టు చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్!..




**వి.ఆర్.పురం,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి)** చిల్లిగవ్వలేక,నిలువనీడలేక,అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న గిరిజన బిడ్డలను ఆదుకుంటానని,జె.కె.సి.టి,ట్రస్టు చైర్మన్ తెలుగుదేశం పార్టీ చింతూరు అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్,స్పష్టంచేశారు. సోమవారం వరరామచంద్రాపురం మండలం,తోటపల్లిగ్రామంలో ఆదివారం,జరిగిన అగ్నిప్రమాదంలో సర్వ ంకోల్పోయిన గిరిజన కుటుంబానికి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ కొండంత అండగా నిలిచిం ది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తోటపల్లి నివాసి సోడే శరత్ కుమార్,(తండ్రి: శ్రీరామ్ మూర్తి)ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది.ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో,ఆ కుటుంబం కేవలం కట్టుబట్టలతో ప్రాణాలతో బయటపడింది. చేతిలో చిల్లిగవ్వలేక,నిలువనీడ లేక రోడ్డునపడ్డ ఆగిరిజన కుటుంబపరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని చలించిపోయానని వివరించారు.ఈహృదయ విదారక ఘటన గురించి తెలుసుకున్న వెంటనే,స్పందించి బాధితులను స్వయంగాపరామర్శించి,వారికి తక్షణ సహాయం అందజేయడం జరిగిందని వివరించారు.

**ప్రస్తుతఅవసరాలనిమిత్తం రూ5,000/– రూపాయల నగదు**

ఆకుటుంబానికి కావలసిన నిత్యావసరసరుకులు,"చలి"నుండి రక్షణకురగ్గులుబాధితులకు కేవలం తక్షణ సాయమేకాకుండా,వారు మళ్లీ యధావిధిగా,తిరిగి స్థిరపడేందుకు అన్నీ రకాలుగా ఆదుకుంటానని హామీఇచ్చారు. కాలిపోయిన ఇంటి నిర్మాణానికి, అవసరమైన నిర్మాణ సామగ్రిని ట్రస్ట్ తరపున ఉచితంగా అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఆపదలోఉన్న తమను ఆదుకోవడమేకాకుండా,ఇల్లు కట్టుకోవడానికి సాయంచేస్తానని హామీ ఇవ్వడంపై శరత్ కుమార్, కుటుంబం భావోద్వేగానికిలోనై కృతజ్ఞతలు తెలిపింది.ఏజెన్సీ దేవుడిగా అభివర్ణించారు. ఈకార్యక్రమంలో నాయకులు ట్రస్టు సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# అంగన్వాడీల సమస్యలపై రిలే నిరాహార దీక్షలు..సిఐటియు




**ఆలూరు/హోళగుంద, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి న్యూస్** – అంగన్వాడిల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె పి.నారాయణ స్వామి తెలిపారు. సోమవారం ఆలూరు పాత బస్టాండ్ ఆవరణలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్స్ రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా కె పి.నారాయణ స్వామి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని,కనీస వేతనం 26వేలు ఇచ్చి,ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని కోరారు.అంగన్వాడీలకు పని భారం తగ్గించి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు విఠల్,అంగన్వాడీ వర్కర్స్ నాయకులు ప్రభావతి,భారతి, భాగ్యలక్ష్మి, రత్నమ్మ, రాజేశ్వరి, లక్ష్మి, పార్వతమ్మ, విశాలాక్షి, సరస్వతి, జయమ్మ పాల్గొన్నారు.

# అర్జీలు స్వీకరించారు, పరిష్కారం ఎప్పుడో?

## రెవెన్యూ క్లినిక్ సదస్సులో 70 వినతులు

**దువ్వూరు,ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలు త్వరిగతిన పరిష్కరించడానికి సోమవారం దువ్వూరు తహసీల్దార్ సంజీవ రెడ్డి,జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ ఆధ్వర్యంలో రెవెన్యూ క్లినిక్ సదస్సు నిర్వహించారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ వివాదాలు, రికార్డుల అప్డేట్, పట్టాదారు పాస్పుస్తకం, రీసర్వే వంటి సమస్యలను పరిష్కరించడం దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ రెవిన్యూ క్లినిక్ సదస్సులో 70 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు.ఇప్పుడు అర్జీలు స్వీకరించారు, ఇంకా పరిష్కారం ఎప్పుడు జరుగుతుందో అని రైతులు గుస గుసలాడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి,రి సర్వే ఉప తహసీల్దార్ కరీముల్లా,ఉప తహసీల్దార్ వేణు గోపాల్, ఆర్ఐ జాన్సన్ మరియు వివిధ శాఖల అధికారులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో మొదటిరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు



**తాళ్లపూడి, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు మొదలవడంతో పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులతో సందడి వాతావరణం నెలకొంది తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద ఉన్న పరీక్షా కేంద్రానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఉదయాన్నే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు.పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను పోలీసులు మరియు కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాలుకు పంపించారు.ఎస్సై టి రామకృష్ణ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. పరీక్ష కేంద్రం వద్ద పరీక్షలు ముగిసే వరకు 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది అన్నారు.సోమవారం నిర్వహించిన తెలుగు, సంస్కృతం, జనరల్ ఫౌండేషన్ కోర్సు సంబంధించిన పరీక్షకు 352 మంది విద్యార్థుల హాజరు కావలసి ఉండగా 326 మంది హాజరైనట్లు 26 మంది గైర్హాజరు అయినట్లు కళాశాల చీఫ్ సూపరెంట్ సూర్యకళ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సునీల్ జయచంద్ర తెలిపారు మంగళవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు మొదలవుతాయని అన్నారు

# శిరివెళ్ల ఆదర్శ పాఠశాలలో 6 తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు



**శిరివెళ్ళ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి న్యూస్** : 2026--27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ మొదలైనందున ఈ ప్రవేశ పరీక్ష 12-04-2026 (ఆది వారం) ఉదయం 10.00 గంటల నుండి 12.00 గంటల వరకు నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ ఇస్రాత్ బేగం పేర్కొన్నారు.ఈ ప్రవేశాలుపూర్తిగా ప్రతిభ ఆధారంగా ఉంటు ందని. ఆదర్శ పాఠశాలలో విద్యా మాధ్యమం ఆంగ్లం,ఎటువంటి ట్యూషన్ ఫీజు వసూలు చేయబడదున్నారు. అభ్యర్థులు 23-02-2026 నుండి 31-03-2026 వరకు ఆన్లైన్ ద్వారా www.cse.ap.gov.in? లేదా www.apms.apcfss.in? వెబ్సైట్లలో దరఖాస్తు చేసుకొనిఅర్హతలు, వయోపరిమితి, ఫీజు వివరాలు మరియు ఇతర సమాచారం కోసం సంబంధిత వెబ్సైట్లు సందర్శించగలరు. లేదా ఆదర్శ పాఠశాల శిరివెళ్ల సందర్శించాలన్నారు . కాంటాక్ట్ ఫోన్ నెంబర్లు 9490117206 ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవాలని ప్రిన్సిపాల్ ఇస్రాత్ బేగం తెలియజేశారు.తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లలకు ఉత్తమ విద్యను ఉచితంగా అందించగలరని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు





## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు

**హోళగుంద, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి న్యూస్** – సోమవారం ప్రారంభమయ్యాయి.ఉదయం 9:00 గంటల లోపు విద్యార్థులు కళాశాలకు చేరుకున్నారు.హోళగుంద జూనియర్ కళాశాలలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు మొత్తం 236 మంది విద్యార్థులకు గాను 225 మంది విద్యార్థులు హాజరయ్యారు.మిగిలిన 11 మంది విద్యార్థులు గైరహాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు.పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసిన నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష ప్రారంభ సమయం కంటే దాదాపు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు.మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు. ప్రతి పరీక్ష గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్గా బడే సాబ్ ను ఉన్నతాధికారులు నియమించినట్లు తెలిపారు.మంగళవారం నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు వరుస పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# ఈనెల 26నఉపాధి హామీ పనులపై 19 వ సామాజిక తనిఖీ.

**రుద్రవరం ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** ఈనెల 26వ తేదీన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై 19వ సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 1,4,2024 మంచి31,3,2025 వరకు గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులపై జరిగిన సామాజిక తనిఖీలు వచ్చిన అంశాలపై ప్రజా వేదిక నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

# అంగన్‌వాడీల ఆవేదన: ఎటపాకలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

## బడ్జెట్‌లో వేతనాలు పెంచాలని డిమాండ్..

## సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన



**ఎటపాక, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** తమ న్యాయమైన డిమాం డ్లను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేపట్టిన రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు సోమవారం ఎటపాకలోని సీడీపీఓ కార్యాల యం వద్ద ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలను సీఐటీ యూ జిల్లా నాయకులు ఐ.వి, మండల కన్వీనర్ పులుసు బాలకృష్ణ, కో-కన్వీనర్ తోట శ్రీను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ, నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకుతున్నా 2019 నుండి అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకపోవడం అన్యాయమని మండిపడ్డారు. గతంలో 42 రోజుల సమ్మె అనంతరం, 2024 జూలై నుండి వేతనాలు పెంచుతామని ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని హెచ్చరిస్తూ పలు డిమాండ్లను తెరపైకి తెచ్చారు. కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలి. రాబోయే బడ్జెట్‌లో వేతన పెంపునకు నిధులు కేటాయించాలి. గ్రాట్యుటీ అమలుకు తక్షణమే గైడ్‌లైన్స్ రూపొందించాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్, మే నెల అంతా వేసవి సెలవుల జీవో విడుదల చేయాలి. అంగన్‌వాడీ పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జి. సుశీల, బి. సూర్యకుమారి, కోశాధికారి విజయకుమారి మరియు అధిక సంఖ్యలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎస్పీ దృఢ సంకల్పం

## 70 అర్జీలు స్వీకరణ -- నిర్ణీత గడువులో పరిష్కారం

## నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులకు కఠిన ఆదేశాలు



**బాపట్ల ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహిం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఆయన స్వయంగా ప్రజల అర్జీలు స్వీకరించి, చట్టపరంగా నిర్ణీత గడువులో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన 70 మంది అర్జీదారులు భర్త,అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర అంశాలపై తమ వినతిపత్రాలు సమర్పించారు. ప్రతి అర్జీదారునితో ఎస్పీ ముఖాముఖీ మాట్లాడి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు.అర్జీల పరిష్కారంలో ఆలస్యం లేదా నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేసిన ఎస్పీ, సంబంధిత అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి అర్జీపై తీసుకున్న చర్యల నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పి. ప్రభాకర్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.జిల్లాలో ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ పేర్కొన్నారు.

# నరసాపురం గ్రామంలో దోమల నివారణకు పాగింగ్.



**రుద్రవరం ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని నరసాపురం గ్రామంలో దోమల నివారణ కోసం సోమవారం పాగింగ్ నిర్వహించినట్లు కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దోమలు విపరీతంగా వృద్ధి చెంది మనుషులపై దాడి చేస్తున్నడంతో వాటిని నివారించడానికి పాగింగ్ పొగ ద్వారా దోమలను నివారించడానికి స్ప్రే చేయడం జరిగిందన్నారు.

# దొంతికుర్రు టిడిపి గ్రామ కమిటి అధ్యక్షులుగా కాగిత భగవాన్



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కాట్రేనికోన మండలం దొంతికుర్రు తెలుగుదేశం గ్రామ కమిటి ఎన్నిక గ్రామస్తుల అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినది .ఈ గ్రామ కమిటి ఎన్నికకు ముఖ్య అతిథులుగా కాట్రేనికోణ మండల తెలుగుదేశం పార్టీ అద్యక్ష్యులు మరియు చెయ్యేరు గ్రామ సర్పంచ్ చెల్లి సురేష్ , నాయకులు నడింపల్లి సుబ్బరాజు , అకాశం శ్రీనివాస్ , దాట్ల పవణ్ , వెంట్రు సుధీర్ ,పిన్నమరాజు రంగబాబు ,గెద్దనపల్లి సర్పంచ్ ముదునురి కృష్ణం రాజులు పాల్గోన్నారు . గ్రామ కమిటి అద్యక్ష్యులుగా కాగిత భగవాన్ ,ఉపాధ్యక్ష్యులుగా కడలి నాగ సత్య ప్రసాద్ , సెక్రట్రీగా కొప్పిశెట్టి మణికంఠ రాజాలతో పాటు పది మంది సభ్యులతో కూడిన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది .ఈ సమావేశంలో దొంతికుర్రు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# గురుకుల ఘటనపై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ, డి వై ఎఫ్ ఐ డిమాండ్

**ఆలూరు/హోళగుంద, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు మండల పరిధిలోని అరికేర గురుకులంలో చోటుచేసుకున్న ఘటన పై విచారణ చేపట్టి ,కారణమైన భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఉమేష్ డిమాండ్ చేశారు.సోమవారం ఆలూరు అంబేద్కర్ సర్కిల్ నందు డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు గోవర్ధన్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరికేర గురుకుల పాఠశాలలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థిపై అదే తరగతికి చెందిన తోటి విద్యార్థులు అర్ధరాత్రి లైంగిక దాడికి పాల్పడటం అత్యంత అమానుషం, మానవత్వానికి మచ్చ అని అన్నారు.బాధిత విద్యార్థి తీవ్రమైన నొప్పితో గురుకులంలోని సిబ్బంది సెల్ నుండి ఉదయం తల్లిదండ్రులకు తెలియజేయాగ తండ్రి ఆసుపత్రికి తరలించారన్నరు.ఇలాంటి సంఘటనలు కొత్తేమి కాదని గతంలో కూడా ఇలాంటి ఘటనలపై ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి సమాచారం ఇచ్చినా ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అదే నిర్లక్ష్యం కారణంగా మరోసారి ఇలాంటి సంఘటన జరగడం విచారకర మన్నారు.ఈ ఘటనకు బాధ్యులైన విద్యార్థులపై చర్యలు తీసుకొని, పర్యవేక్షణ లోపం, నిర్వాహక వైఫల్యం కారణంగా ప్రిన్సిపల్ మరియు సంబంధిత సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో భద్రతా వ్యవస్థలు బలహీనంగా ఉండటం, ఉపాధ్యాయులు గ్రూపులుగా విడిపోయి వ్యవహరించడం వలన విద్యార్థుల భద్రత ప్రమాదంలో పడుతోందని,బాధిత విద్యార్థికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలన్నారు.ఇలాంటి ఘటనలు




పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు అమలు చేసి, ప్రతి గురుకులంలో రాత్రి పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు రామాంజి, సూరి, నవీన్, ప్రస్తుత ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీరామ్, మురళి, బసవరాజు, మహేష్, ఆకాష్ పాల్గొన్నారు.

# కె తిమ్మాపురం రైతు సేవా కేంద్రంలో సీఎం యాప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

## శనగలు ,కందులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునే రైతులు సీఎం యాప్ లో పంట సాగు వివరాలు నమోదు.



**ఫిబ్రవరి 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని కె తిమ్మాపురం గ్రామంలో ప్రోక్యూర్మెంట్ కు సంబంధించి సీఎం యాప్ లో శనగలు, కందులు రిజిస్ట్రేషన్ పక్రియను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పంట నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు అమ్ముకోవడానికి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి క్రిష్ణారెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే రైతు కు మెసేజ్ రావడం జరుగుతుంది అని అన్నారు.అలాగే ఏ తేదీన ఎన్ని క్వింటాల్ తీసుకుని రావాలి,అనే సందేశం రైతుల మొబైల్ కు వస్తుంది అన్నారు.కావున రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునే రైతులు సీఎం యాప్ లో తమ వివరాలను నమోదుచేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సందీప్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# గుత్తి కోటలో అంగరంగ వైభవంగా శ్రీ గుత్తి కోట లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్స వము





**గుత్తి ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తి పట్టణంలో గుత్తి కోటలో ని కొలవై ఉన్న శ్రీశ్రీశ్రీ భూనిలా సమేత నరసింహస్వామి క ళ్యాణ మహోత్సవం సందర్భం గా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దే వాలయ అభివృద్ధి కమిటీ వా రి ఆహ్వానం మేరకు రాష్ట్ర కా ర్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మ న్ వెంకట శివుడు యాదవ్ హాజరై స్వామివారి పూజా కా ర్యక్రమంలో పాల్గొని ప్రజలంద రూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరు కోవడం జరిగింది.ఈ కార్య క్ర మానికి గుత్తి పట్టణం గ్రామాల ప్రజలు గుత్తి కోటలోని వెలిసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవా లయంలో సోమవారం స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో,వేదమంత్రోచ్చర ణల మధ్య ఘనంగా నిర్వ హించారు.ఈ వేడుకను తిల కించడానికి భక్తులు భారీ సం ఖ్యలో తరలి వచ్చారు.కల్యా ణోత్సవం అనంతరం భక్తు లందరికీ తీర్థ ప్రసాదాలు పం పిణీ చేయడంతో పా టు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

# సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ పై ఏసీబీ దాడి!

## ఉలిక్కిపడిన కడప పోలీసు శాఖ.



**ఫిబ్రవరి 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రూరల్ సీఐ వెంకటరమణ, సింహాద్రిపురం ఎస్ఐ అనిల్ కుమార్ ఇద్దరినీ సింహాద్రిపురం స్టేషన్ లో విచారిస్తున్న ఏసీబీ అధికారులు. చైన్ స్నాచింగ్ దొంగతనంలో ఒక ద్విచక్ర వాహనదారున్ని గుర్తించిన పోలీసులు.ద్విచక్ర వాహనం అమ్మిన వ్యక్తి వద్ద నుంచి నాలుగు లక్షలు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసిన పోలీసులు. గత శనివారం లక్ష లంచం రూపంలో అందజేసిన కదిరికి చెందిన ఏజెంట్ బ్రహ్మం. మిగిలిన డబ్బుకోసం వత్తిడి తేవడంతో ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు బ్రహ్మం. నేడు లక్షన్నర లంచం తీసుకుంటూ ఏసీబీ పట్టుబడిన పోలీసు అధికారులు.

లంచం సొమ్మును సీజ్ చేసిన ఏసీబీ.మూడు గంటలుగా సీఐ, ఎస్సై లను విచారిస్తున్న ఎసిబి అధికారులు. డీఎస్పీ, రూరల్ సీఐ ఆదేశాలతోనే బాధితుడు బ్రహ్మం ను డబ్బులు డిమాండ్ చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ ఏసీబీకి స్టేట్మెంట్ ఇచ్చినట్లు సమాచారం. కాశ్మీర్ లో చోరీ అయిన టు వీలర్ ను ఏపీలో నెంబర్ ప్లేటు మార్చి విక్రయించిన అక్రమార్కులు. నెంబర్ ప్లేట్ మార్చిన టు వీలర్లో చైన్ స్నాచింగ్.సుమారు 15 లక్షలు చోరీ చేసినట్లు గుర్తించిన పోలీసులు. ఈ వ్యవహారంలోనే టు వీలర్ అమ్మిన ఏజెంట్ బ్రహ్మంను డబ్బులు డిమాండ్ చేసిన పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జిల్లా స్థాయి లాంగ్వేజ్ (తెలుగు--ఇంగ్లీష్) ఫెస్టివల్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన రుద్రవరం ఆదర్శ పాఠశాల



**రుద్రవరం ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** జిల్లా స్థాయి భాషా పోటీలు నంద్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఆదర్శ పాఠశాల కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ విశేష విజయాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. జిల్లా స్థాయి లాంగ్వేజ్ (తెలుగు, ఇంగ్లీష్) ఫెస్టివల్‌లో ఆదర్శ పాఠశాల, రుద్రవరం ప్రథమ స్థానాన్ని సాధించడం విశేషంగా చెప్పుకోవచ్చు అని ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూతెలుగు భాషలో నిర్వహించిన వివిధ పోటీలలో 7వ తరగతి విద్యార్థి యథీంద్ర సింహ అద్భుతమైన ప్రదర్శనతో ప్రథమ బహుమతిని సాధించారు. అలాగే ఇంగ్లీష్ భాషలో నిర్వహించిన పోటీలలో శశిధర్ ప్రథమ స్థానం సాధించగా, హారిక ద్వితీయ బహుమతిని గెలుచుకుని తమ ప్రతిభను నిరూపించారు.ఈ విజయాలు విద్యార్థుల కష్టపడి చేసిన సాధనతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు నిరంతర ప్రోత్సాహం ఫలితంగా సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దిన వైస్ ప్రిన్సిపాల్ రజినీ,ఉపాధ్యాయులకు, ముఖ్యంగా భాషా ఉపాధ్యాయులు, ఈరన్న,బషీర్, గౌసియా, దివాకర్, నాగరాజు, రాజ్ కుమార్, హాబీబా అందరికీఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులకు నిరంతర ప్రోత్సాహం అందిస్తూ అంకితభావంతో సహకరించిన, తల్లి తండ్రులకి, ఇంగ్లీష్ రాజ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులను నంద్యాల జిల్లా విద్యాధికారి పి. జనార్ధన్ రెడ్డి జిల్లా అధికారులూ అందజేశారు. ఈ విజయాలు భవిష్యత్తులో ఇంకా గొప్ప విజయాలకు ప్రేరణగా నిలుస్తాయని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

# యూనివర్సిటీ క్రికెట్ క్రీడాకారిణి కి సన్మానం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డలో 40 - 40 ఓవర్స్ మ్యాచ్లలో సందర్భంగా ఆళ్లగడ్డ క్రికెట్ క్రీడాకారిణి సాయి నికిత రెడ్డి చెన్నైలో అన్నా యూనివర్సిటీ కె ఎస్ రంగస్వామి ఇంజనీరింగ్ కళాశాలలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ క్రికెట్ పోటీలకు ఉస్మానియా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు విజయాలకు కృషిచేసిన సాయి నికితారెడ్డిని ఆళ్లగడ్డ డిప్యూటీ తహసిల్దారు పాత కుంట నర్సిరెడ్డి న్యాయవాది సుబ్బారెడ్డి, రమాదేవి క్రీడాకారుని చాలువాతో , జ్ఞాపికను అందజేసి సన్మానించారు, రమాదేవి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నుండి హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీలో లాయర్ గా ( అడ్వకేట్) చదువుతూ క్రికెట్ ఆడడం అన్నది గొప్ప విషయం. ఈ స్థాయిలో రాణించాలి అంటే కృషి పట్టుదలతోనే సాధ్యమవుతుందని వారు అన్నారు మహమ్మద్ గజిని గెలుపు కోసం 16 సంవత్సరాలు దండయాత్ర చేసి ఓటమి చెంది చివరకు విజయం సాధించారు అని దానిని మనం దృష్టిలో ఉంచుకొని గెలుపోటములను పట్టించుకోకుండా పయత్నంతో ముందుకు సాగాలి అని రమాదేవి అన్నారు . డిప్యూటీ తాసిల్దారు పాత కుంట నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్రీడలలో అబ్బాయిల కంటే అమ్మాయిలు ఎంతో చురుకుగా క్రీడలలో పాల్గొంటున్నారు క్రీడలను ఎంచుకుంటే కెరీర్లో ఉన్నత స్థాయిలో ఉండగలమని విద్యా ఉద్యోగాలలో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని పాత కుంట నర్సిరెడ్డి క్రీడాకారులకు తెలిపారు . సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో క్రీడలలో ఎన్నో మార్పులు వచ్చాయి అని ఐపీఎల్ మ్యాచ్లు ప్రతి ఒక్క క్రియలో ప్రవేశపెట్టడం వలన ప్రతిభ ఉన్న క్రీడాకారులకు మంచి అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## 23,24 తేదిల్లో!..




**వి.ఆర్.పురం, ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి)**23,24 ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని,ఐ.ఎం.డి,తెలిపింది. జల్లులు,తేలిక పాటి, వర్షాలు కురుస్తాయని,రైతులు గమనించాలని కోరారు.కూనవరం, వరరామ చంద్రా పురం,వైపుగా కదలికలు ఉన్నాయని సూచించారు.

## అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకారం వేతనం పెంచాలి.. సిఐటియు.



**కూనవరం ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి ):** పోలవరంజిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు అంగనవాడి సమస్యల పరిష్కారం కొరకు రిలే నిరాహార దీక్షలు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కూనవరం ప్రాజెక్ట్ స్థాయిలో కో కన్వీనర్ కొమరం రామకృష్ణ తాళ్లూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలు పెంచాలి ఏదైతే సమ్మె కాలంలో అంగన్వాడీలు చేస్తున్నటువంటి సమ్మెటట్లు దగ్గరికి ఈ కూటమి నాయకులు వెళ్లే మేము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అన్నీ కూడా నెరవేర్చమని ఆరోజు అన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు అంగన్వాడీ సమస్యలు మీద ఏ ఒక్కరోజు కూడా మాట్లాడిన దాకా లేదని అన్నారు అంగన్వాడీ కార్మికులు కనీసం వేతనం 26000. పెండింగ్ లో ఉన్న 18 10 మినీ వర్కర్లు కు క్వాలిఫికేషన్ ఉన్న వర్కర్లందర్నీ కూడా మెయిన్ సెంటర్ గా మార్చాలి జిఆర్జిటి అమలకు గైడ్లెన్స్ రూపొందించాలి వేతనాలతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి. అంగన్వాడి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చేయాలి పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలి. లబ్ధిదారులకు బియ్యం పప్పు ఆయిలు , కందిపప్పు పాలిటీలు పెంచాలి మెనూ ఛార్జీలు పెంచాలి ప్రభుత్వం మే గ్యాస్ సరిపడా ఇవ్వాలి. అని అన్నారు యుటిఎఫ్ కూనవరం కో కన్వీనర్ కొమరం రామకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడి కార్మికుల చేస్తున్న వంటి నిరాహార దీక్షలకు యుటిఎఫ్ ఉపాధ్యాయులు సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కో కన్వీనర్ కొమరం రామకృష్ణ తాళ్లూరు శ్రీనివాసరావు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా నిర్వహించారు.



**ఫిబ్రవరి 23 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి దివ్యాంగుల విభాగం నగర అధ్యక్షులు షేక్ సుభాన్ భాష తమ ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ గారికి విన్నవించుకున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విభాగాలలో దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల వెరిఫికేషన్ ను క్షున్నముగా పరిశీలించి మార్చి నెలలో నోటిఫికేషన్ ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తూ త్వరగా భర్తీ చేయగలరని ఆకాంక్షించారు. అలాగే జిల్లాలోని మూడు చక్రాల వాహనాల ఉచిత మంజూరు విషయంలో అర్హత కలిగిన దివ్యాంగుల అందరికీ నియోజకవర్గానికి 25 స్కూటీలు చొప్పున 4375 మంది లబ్ధిదారులు గా గుర్తించి జిల్లా కేంద్రంలో ఉచితంగా లైసెన్స్ మైలాను నిర్వహించి ఆర్టిఓ గారి టూ వీలర్ చలానా 260 రూపాయలు మరియు డ్రైవింగ్ లైసెన్స్ చలానా 770 రూపాయలు మొత్తం కలిపి రుసుము 1030 రూపాయలు ప్రభుత్వమే చెల్లించే విధంగా వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా్హా=జూ దివ్యాంగుల విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల నాగేంద్ర మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇంద్రధనస్సు 7 వరాలు ప్రకటించారు. అందులో ఉచిత బస్సు ప్రయాణం వెంటనే అమలు చేయవలసినదిగా కలెక్టర్ వారిని కోరినారు. పై విన్నపాలన్ని కలెక్టర్ గారు దయతో చొరవ చూపి త్వరత గదిన దివ్యాంగులకు న్యాయం చేకూర్చగలరని కోరు తున్నాం. లేనిపక్షంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకుని వెళ్లి దివ్యాంగులకు న్యాయం చేసేలా పార్టీ ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమం చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం నగర అధ్యక్షులు షేక్ సుభాన్ భాష, వైయస్సార్సీపి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఆవుల నాగేంద్ర, రూరల్ మండల అధ్యక్షులు సాదు పెంచల రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షులు దొంతల లత, శివ, ఎండి రాహుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రన్నాయుడు సేవలు చిరస్మరణీయం

- ప్రజాసేవలో తిరుగులేని నిబద్ధత కలిగిన నాయకుడు ఎర్రన్న
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** దివంగత నేత కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడు సేవలు చిరస్మరణీయమని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎర్రన్నాయుడి 69 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో తిరుగులేని నిజాయితీ ,నిబద్ధత కలిగిన నాయకుడు ఎర్రన్నాయుడు అని కొనియాడారు. ఆయన రాజకీయ ప్రస్థానం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల గుండెల్లో ఆయన స్థానం ఎన్నటికీ మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మి,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, చోళ శ్రీనివాస రావు ,కోరుకొండ విజయ్ కుమార్ , కాలేపు శ్రీనివాస రావు , అనకాపల్లి చిన్న , డిప్యూటీ ఎంపిడిఓ లు పొందూరు సింహాచలం, దుంపల అప్పన్న , ఏ.ఓ మధుసూదన రావు ,సీనియర్ అసిస్టెంట్ కోనారి ఆంజనేయులు , జూనియర్ అసిస్టెంట్ సునీల్ , టైపిస్ట్ రాజేశ్ ,ఏపియం గురుగుబెల్లి శ్యామల రావు , పంచాయతీ కార్యదర్శులు , ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలవరం మార్కెట్ యార్డ్‌లో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసం.

**బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన చైర్మన్ మాట్లాడుతూ..**

**మార్కెట్ యార్డులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.**





**ఫిబ్రవరి 23..( పోలవరం ప్రతినిధి/ ప్రజాజ్యోతి ) :** స్థానిక కోయిలగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణం నేడు జనసంద్రంగా మారింది.పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏఎంసి ) నూతన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయి ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో రైతులు మరియు పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

**అధికారికంగా బాధ్యతల స్వీకరణ**

ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం, సంబంధిత అధికారులు నూతనంగా ఎంపికైన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లచే దైవసాక్షిగా ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం నూతన పాలకవర్గ సభ్యులు సంతకాలు చేసి అధికారికంగా తమ బాధ్యతలను స్వీకరించారు.

**రైతు సంక్షేమమే ధ్యేయం:** బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన చైర్మన్ మాట్లాడుతూ.. "రైతు పక్షపాతిగా ఉంటూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తాం.మార్కెట్ యార్డుకు వచ్చే ప్రతి రైతుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు.

**పారదర్శక పాలన:** ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధర ప్రతి రైతుకు నేరుగా అందేలా చూస్తామని, కమిటీ సభ్యులందరి సమన్వయంతో పోలవరం మార్కెట్ కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ వేడుకలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మరియు ఇతర రాజకీయ నాయకులు నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.రైతుల సమస్యల పరిష్కారంలో ఈ కమిటీ ఒక వారధిలా పనిచేయాలని, నిరంతరం అందుబాటులో ఉంటూ రైతు సేవలో నిమగ్నం కావాలని వారు సూచించారు.

**పండుగ వాతావరణం..** ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మార్కెట్ యార్డ్ ప్రాంగణం అంతా సందడిగా మారింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మరియు డైరెక్టర్లను వారి అనుచరులు, అభిమానులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. బాణాసంచా కాల్పులు, డప్పు వాయిద్యాల మధ్య ఈ వేడుక ముగిసింది.

# బడుగు బలహీన వర్గాల నాయకుడు ఎర్రన్న

- గల్లీ నుండి డిల్లీ వరకు ఆయనకు ప్రత్యేక ముద్ర
- శ్రీకాకుళం జిల్లా అభివృద్దే ఆయనకు నిజమైన నివాళి
- తండ్రికి తగ్గ తనయుడిగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఎర్రన్న ఆశయాలను నెరవేర్చడమే దిశగా పరిపాలన
- ఎర్రన్న వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ,దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనే ద్యేయంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు అని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ,రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. గ్లోబల్ యంగ్ లీడర్ ,విమానయాన మంత్రి ఎర్రన్న 69 వ జయంతి వేడుకలు శ్రీకాకు ళం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి వెంకట భానోజీ నాయుడు పాల్గొని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో కలిసి ఎర్రన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా రామ్మోహన్ నాయుడికి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం భానోజీ మాట్లాడుత ఎర్రన్నాయుడు రాజకీయ ప్రస్థానం జిల్లాలో ఒక చరిత్ర సృష్టించిందన్నారు. ఉత్తరాంధ్ర గొంతుగా మారి వెనుకబడిన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన నాయకత్వం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. ఎర్రన్న ఆశయాలను ఆయన సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని , తండ్రి ఆశ యాలను నెరవేర్చడమే ద్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. యంగ్ సెంట్రల్ మినిస్టర్ గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతూ ,కేంద్రంలో కీలక భాద్యతలు వహిస్తున్నారన్నారు. మూడు సార్లు పార్లమెంట్ సభ్యునిగా గెలవడం ప్రజల్లో ఆయన పట్ల ఉన్న విశ్వాసాన్ని స్పష్టం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలు , పాండ్రంకి శంకర్ , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడలో 87వ శాప్ బోర్డు సమావేశం క్రీడల అభివృద్ధికి కీలక నిర్ణయాలు

- రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాప్ ) చైర్మన్ రవి నాయుడు
- ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదేశ్వరి,



**ఫిబ్రవరి...22 (పోలవరం ప్రతినిధి/ ప్రజాజ్యోతి ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాప్ ) చైర్మన్ రవి నాయుడు అధ్యక్షతన 87వ బోర్డు సమావేశం విజయవాడలోని శాప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్రంలో క్రీడల భవిష్యత్తును మార్చేలా పలు కీలక ప్రతిపాదనలకు ఈ సమావేశంలో బోర్డు ఆమోదం తెలిపింది

**మౌలిక సదుపాయాల బలోపేతం**

రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మైదానాలు మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి.

**క్రీడాకారుల సంక్షేమం:** క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, ఆధునిక సదుపాయాలు మరియు కొత్త అవకాశాలను కల్పించే దిశగా నిర్ణయాలు.

**నూతన దిశానిర్దేశం:** క్రీడా రంగంలో సమగ్ర మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రణాళికలు.శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ.."బోర్డు ఆమోదించిన ఈ నిర్ణయాలు రాష్ట్ర క్రీడా రంగానికి నూతన దిశానిర్దేశం చేస్తాయి. క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ మరియు వసతులు అందించడమే మా ప్రాధాన్యత," అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాప్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ భరణి, బోర్డు సభ్యులు రమణ రావు, రజనీ, ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదేశ్వరి, పేరం రవీంద్ర, పీబీఎన్ బుచ్చి రాజు, సంతోష్, బొమ్మినేని శివ మరియు శాప్ ఏవో రామవత్ వెంకట రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డైమండ్ జూబిలీ బ్యాచ్ సమ్మేళనం బాపట్ల వ్యవసాయ కళాశాలలో అపూర్వ ఆత్మీయ వేడుక



**బాపట్ల ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** స్వాతంత్ర్యానికి పూర్వమే స్థాపించబడిన బాపట్ల వ్యవసాయ కళాశాల మరోసారి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి వేదికైంది. 1965--69 డైమండ్ జూబిలీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఐదవ సారి నిర్వహించిన ఈ సమ్మేళనం భావోద్వేగభరిత వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డి. పాపిరెడ్డి మాట్లాడుతూ, ఈ మహత్తర విద్యాసంస్థలో చదివిన విద్యార్థులుగా మాకు అపారమైన గర్వం ఉంది. కళాశాల ఇప్పటికీ తన విజయ పరంపరను కొనసాగిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతోంది అని అన్నారు. డైమండ్ జూబిలీ బ్యాచ్‌గా తాము ఐదవసారి కలుసుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి కళాశాల దినదినాభివృద్ధి, శాస్త్రీయ పరిశోధనలు, విద్యా విస్తరణ కార్యక్రమాల పురోగతిని వివరించారు. కళాశాల చరిత్రలో మొదటిసారిగా ఒక మహిళ అసోసియేట్ డీన్‌గా బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని పూర్వ విద్యార్థులు అభినందించారు. కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర చిరస్మరణీయమని, తమ విద్యకు రుణంగా సంస్థకు తోడ్పాటు అందించాల్సిన బాధ్యత అందరిదేనని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఇండియన్ బ్యాంక్ మరియు కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ ఎమ్.బి. నాగేశ్వరరావు, యూకో బ్యాంక్ చైర్మన్ వై. వేణుగోపాలరావు, సీనియర్ మేనేజర్ కె. కోటేశ్వరరావు, పి. వెంకటేశ్వరరావు, మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొత్తం 30 మంది పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో హాజరై ఆత్మీయతను పంచుకున్నారు.90 సంవత్సరాల వయస్సులోనూ సమ్మేళనానికి హాజరైన పట్టాభిరామయ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పూర్వ విద్యార్థులు పరస్పరం ఘన సన్మానాలు అందుకొని, జ్ఞాపికలతో ఒకరినొకరు అభినందిం చుకున్నారు.కార్యక్రమంలో భాగంగా కళాశాల యు.జి. చివరి సంవత్సరం అగ్రికల్చరల్ జర్నలిజం విద్యార్థులు 1965 బ్యాచ్ అలుమ్ని సభ్యులను ఇంటర్వ్యూ చేసి, వారి అనుభవాలు, కళాశాలతో ఉన్న అనుబంధాన్ని తెలుసుకుని స్ఫూర్తి పొందినట్లు తెలిపారు.ఆత్మీయత, స్మృతులు, సేవా భావం కలగలిపిన ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల బంధాన్ని మరింత బలపరిచింది.

# ఘనంగా రామేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ఠ

### నేటి నుంచి పోదూరు మండలం జగన్నాధపురంలో ప్రతిష్ఠ మహోత్సవములు





**పోదూరు, ( ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి- 23 :** పోదూరు మండలం జగన్నాధపురం లో కొలువైన శ్రీ రామేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవములు ఈనెల 24 నుంచి 28 వరకు (మంగళవారం నుండి శనివారం వరకు) అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ దశిక రామమోహనరావు తెలిపారు. దేశిక లక్ష్మీనరసింహం, భారతీదేవి దంపతులు, ఆలయ చైర్మన్ దశిక రామమోహనరావు, పద్మావతి దంపతుల యాజమాన్యంతో ఆలయ కార్యనిర్వాహణాధికారి గుబ్బల రామ పెద్దింట్లరావు పర్యవేక్షణలో ప్రతిష్ఠా కార్యక్రమములు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం నుండి శనివారం వరకు విగ్నేశ్వర పూజ, భూమి పూజ, హోమాలు, తీర్థ ప్రసాద వితరణ శాంతి పఠనం, తదితర పూజాతి కార్యక్రమాలు శాస్త్రోత్తంగా ఆలయ ప్రతిష్ఠాచార్యులు బ్రహ్మశ్రీ విశ్వనాధ శివాచార్య, బ్రహ్మశ్రీ జగన్నాథ శివాచార్య పేద పండితుల ప్రతిష్ఠ మహోత్సవములు నాలుగు రోజులపాటు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని రామ మోహన్ రావు తెలిపారు. ఈ ఆలయ పున ప్రతిష్ఠ మహోత్సవములకు ఆచంట శాసన సభ్యులు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకుల పరిరక్షణ కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ, రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ఎంపీ కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, పాలకొల్లు ఎమ్మెల్యే రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక నియోజకవర్గ మండల ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించినట్లు, భక్తులు పూజాతి కార్యక్రమాల్లో పాల్గొని దైవ ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు.

# రావులపాడు నుండి 12 చెరువులు నీరు ఇచ్చే ఫైల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అసెంబ్లీకి వెళ్లారు కచ్చితంగా నీరు అందుతుంది

### గుమ్మనూరు నారాయణస్వామి



గుంతకల్లు ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):ఎవరేమన్నా నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం లక్ష్యంమని గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మూడు రోజులుగా ధర్నా చేస్తున్న రైతులను గుమ్మనూరు నారాయణ స్వామి కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ హంద్రీనీవా కాలువ నియోజకవర్గంలో ప్రవహిస్తున్న ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుంది. గతంలో రైతులు ఎన్ని పోరాటాలు చేసినా నాయకులు పట్టించుకోలేదు 2017లో చంద్రబాబు నాయుడు రాగులపాడు నుండి 12 చెరువులకు నీరు అందించేందుకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఆ తర్వాత 2019 నుండి 24 వరకు ఉన్న వైసిపి ప్రభుత్వం, గుంతకల్లు వైసీపీ నాయకులు వద్ద రైతులు ఎంత మొరపెట్టు కున్న పట్టించుకోలేదు. కానీ మన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నియోజకవర్గ ప్రధాన సమస్యల్లో ఒకటిగా ఈ రాగులపాడు నుండి 12 చెరువులకు నీరు అందించే ఫైల్ను సంకలో పెట్టుకుని, రైతు లకు నీరు అందించే దిశగా సోమవారం అసెంబ్లీకి వెళ్లారు. కొన్ని ఏళ్లుగా చేస్తున్న ఉద్యమానికి సోమవారంతో ఫలితం దక్కుతుంది, రైతు కష్టాలు తీరుతాయి. ఈ మంచి కార్యాన్ని మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు రెండవసారి గెలవడంతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ఇది కచ్చితంగా పూర్తి అవుతుంది. ఇది మంచి ప్రభుత్వం చెప్పా రంటే కచ్చితంగా చేసి చూపి స్తుంది. రైతులు గమనించాలి ఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో చెప్పిన మాట ప్రకారం రైతు సంక్షేమం కోసం పాటుపడు తుందో ఎవరు నమ్మకద్రోహం చేసి పోయారో. గతంలో కుప్పంలో 15 రోజులపాటు అక్కడి రైతులకు నీరు అందించకుండా రామచంద్ర రెడ్డి నీటిని నిలువ చేసి తాత్కాలిక గేట్లు ఏర్పాటు చేసి కుప్పానికి నీరు ఇచ్చామని నాటకాలు చేశారు. కానీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కాలువను కేవలం మూడు నెలలలోనే సామర్థ్యా న్ని పెంచి అసాధ్యం అనుకున్న కుప్పానికి నీరు అందించారు. దానితో పోలిస్తే మన రాగుల పాడు నుండి 12 చెరువుల నీరు చిన్న సమస్య కచ్చితంగా నెరవేరుతుంది అని రైతులకు హామీ ఇస్తున్నాము అని అన్నారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ గతంలో హంద్రీనీవా కాలువ ద్వారా 26 క్యూసెక్కుల నీరు మాత్రమే పారేదని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత నేడు 46 నుంచి 48 క్యూసె క్కుల నీరు పారుతుందని, కాలువను వెడల్పు చేసినం దుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజసేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిన కాళ్ళకూరి శాంతారాం మాస్టారు

### - యంగ్ స్టార్ యూత్ క్లబ్ ద్వారా విశేషమైన సేవలు అందించారు
### - యువతను సమాజ సేవే దిశగా నడిపించడంలో విశేషపాత్ర
### - యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల చంద్రశేఖర్





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**యంగ్ స్టార్ యూత్ క్లబ్ వ్యవస్థాపకులు , పైడితల్లి అమ్మవారి యాత్రోత్సవ కమిటీ సభ్యులు ,జిల్లా యువజన సంఘాల సమన్వయ కర్త , రెడ్ క్రాస్ కన్వీనర్ ,ప్రముఖ రంగస్థల కళాకారుడు ,రిటైర్డ్ ఉపాధ్యాయులు , నిత్యకృషీవలుడు ,బడుగు బలహీన వర్గాలకు ఆత్మబంధువు అయినటువంటి యంగ్ స్టార్ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు కాళ్ళకూరి శాంతారాం మాస్టారు ప్రథమ వర్ధంతి వేడుకలను పొందూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శాంతారం మాస్టారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ సంస్థ , యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శాంతారాం మాస్టారు కు అత్యంత ప్రీతికరమైన మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో యువకులు పాల్గొని తమ రక్తాన్ని దానం చేశారు. అనంతరం రక్తదానం చేసినవారికి శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీ సర్టిఫికేట్ , మెమెంటోలను అందజేశారు. ఈ శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు గుడ్ల చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడారు. యువతను ప్రజాసేవ దిశగా నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. యంగ్ స్టార్ యూత్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించారన్నారు. పైడితల్లి అమ్మవారి యాత్రోత్సవ కమిటీ సభ్యునిగా అమ్మవారి ఆలయ అభివృద్ధికి , ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన లేని లోటు ఎన్నటికీ తీరలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్, స్థానిక గ్రామ సర్పంచ్ రేగిడిలక్ష్మీ, మండల ఉపాధ్యక్షులు ,నాల్గవ ఎంపీటీసీ ప్రతినిధి బాడాన శేషగిరినాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి. శ్రీరంగనాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కోరుకొండ విజయకుమార్,కుమిలి రాజేష్ ( రెడ్క్రాస్ మండల కన్వీనర్), యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మన్యాన వెంకటరావు, కాలెపు శ్రీనివాసరావు,వడిగి మనోరమ ,బలివాడ శివకుమార్, మల్లిక రమణమూర్తి,ఏపి.టి.ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పప్పల తిరుమలరావు, మొగదాల రమణారావు, ఆట్ల మణిభూషణరావు,వి.వి గోవిందరావు,జి జవహర్ గుప్త, లయన్స్ క్లబ్ ప్రతినిధి యర్రా. సతీష్, పాలిశెట్టి. సూర్య ప్రకాశరావు, ధర్మవరపు పోలినాయుడు, అనకాపల్లి అప్పలనాయుడు, బొద్దూరు హరిబాబు, రెడ్క్రాస్ సొసైటీ ప్రతినిధులు, చైతన్య, సత్యనారాయణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒమ్మంగి శివారులో గుండాట స్థావరంపై ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మికాంతం మెరుపు దాడి

### --ఆరుగురు అరెస్ట్,రూ.15700 నగదుతో పాటు గుండాట సామాగ్రి స్వాధీనం--ఎస్సై లక్ష్మీకాంతం



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** :కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శివారులో బహిరంగ ప్రదేశంలో రహస్యంగా నిర్వహిస్తున్న గుండాట స్థావరంపై ఎస్సై ఎస్ లక్ష్మికాంతం తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు. ఈ ఘటనలో ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం తెలిపారు. నిందితుల నుంచి రూ.15700 నగదు,9 పాచికలు,గుండాట ఫ్లెక్సీతో పాటు గుండాట సామాగ్రిని స్వాధీనం చేసుకుని,వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ లక్ష్మికాంతం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ ఎస్పీ జి బిందు మాధవ్,పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రాజు ఉత్తర్వులతో అసాంఘిక కార్యకలాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని,అందులో భాగంగా సిఐ బిఎస్ అప్పారావు పర్యవేక్షణలో ఒమ్మంగి శివారులో రాబడిన సమాచారం మేరకు గుండాట స్థావరంపై దాడి చేయడం జరిగిందన్నారు. మండలంలో కోడిపందాలు,గుండాట,పేకాట వంటి జూద క్రీడలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం హెచ్చరించారు.

# హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం





**కూనవరం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23** :చింతూరు సబ్డివిజన్ ఏఎస్పీ బి . హేమంత్ కుమార్ కూనవరం పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ మహిళా పోలీసులతో (జీఎంఎస్కే) సమావేశమై మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఏఎస్పీ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో మహిళా పోలీసులు ప్రజలతో సన్నిహితంగా ఉండి మహిళల భద్రతకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. మహిళలపై వేధింపులు, హింస, అక్రమ మత్తు పదార్థాల వ్యాప్తి వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.అలాగే గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి సమాజాన్ని మత్తు రహితంగా మార్చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూనవరం ఎస్ఐ బి. రామకృష్ణ, వీఆర్పురం ఎస్ఐ ఎం. సంతోష్ కుమార్, మహిళా ఎస్ఐ లతాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి 91వ ప్రతిష్ఠ వైభవ కార్యక్రమం






**చాగలమర్రి ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారి 91వ ప్రతిష్ఠ దినం సందర్భంగా అమ్మవారికి ఉభయదారులచేత వేద పడుతులు కైప వెంకట నరసింహ శాస్త్రి ఆధ్వర్యములో పంచామృత అభిషేకం , కలశ స్థాపన , పూర్ణాహుతి హోమం లాంటి కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆలయ పూజారి పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపించి పట్టాభిరాముల వారికి విశేష హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వరప్రసాద్ , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై సిఐ దాడిని ఖండిస్తూ గుంతకల్లు బార్ అసోసియేషన్ న్యాయవాదు లు విధులు బహిష్కరణ




**గుంతకల్లు ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** కర్నూలు బార్ అసోసియేషన్ సభ్యుడు ఎం. పవన్ కుమార్ పై కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ దాడి చేసిన సంఘటన లను ఖండిస్తూ సోమవారం గుంతకల్లు బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడు తూ న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లు అమల్లో కి రావాలని, అలాగే న్యాయవాదులకు రక్షణ లేదని, పోలీసులు జులుమ్ నశించాలని, పోలీసు ల దాడిని రాష్ట్రవ్యాప్తంగా ఖండించాలని, ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ న్యాయవా దులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు జయరాం, సీనియర్ న్యాయవాదులు బిఎస్. కృష్ణారెడ్డి, భాస్కర్ గౌడ్, రమేష్, చెన్నకేశవులు, నాగశేషు, పెద్ద తిమ్మారెడ్డి, ఆర్ బడే సాబ్, గోపాలకృష్ణ,వెంకట్ నాయుడు, పాల్గొన్నారు.

# దళిత యువకుడి హత్య దుర్మార్గం : ఎమ్మార్పీఎస్ నేత

### కర్నూలు జిల్లాలో రోజు రోజుకు దళితులపై దాడులు,హత్యలు



**ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి )** :ఎరిగిపోతున్నాయని , ఇలాంటి సందర్భంలో దోషులకు శిక్షలు పడే విషయంలో ఆలస్యం అవడం , ప్రభుత్వం కూడా కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని , ఇది సహించరాని దుర్మార్గపు చర్య అని ఎమ్మిగనూరు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గిడ్డయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మాదిగ మనోహర్ అనే వ్యక్తిని చంపడం మరో ఇద్దరిపై దాడి చేయడం చూస్తుంటే రాష్ట్రంలో దళితులకు రక్షణ ఎక్కడ అని , కేవలం మూడు నెలల వ్యవధి లో మూడు హత్యలు జరగడం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు . మొన్న మాదిగ జానకమ్మ , నిన్న మాదిగ రమేష్ , నేడు మనోహర్ ఇలా ఇకెంతమందిని చంపుతారని , ప్రభుత్వం దళిత కాలనీలకు ప్రత్యేక రక్షణ వ్యవస్థ తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ మూడు హత్యలపై మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడుల విషయంలో క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

# ఐక్యమత్యంతోనే సత్తా చాటాలి : మోహనరావు, సాగర్



**పోదూరు, ( ప్రజా జ్యోతి), ఫిబ్రవరి- 23 :** ఎస్సీలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నా.. కాలనీల సమస్యలు పరిష్కరించుకోవాలన్నా ఎస్సీల ఐక్యమత్యంతోనే సాధ్యమని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ పోదూరు ఎస్సీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కలిగితే మోహనరావు ఉపాధ్యక్షుడు కడిమి సాగర్ అన్నారు. పోదూరు కుమ్మరి గుంటలో కమిటీ ఉపాధ్యక్షుడు కడలి సాగర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, ఆయా సంఘాల పెద్దలు నాయకులు, గ్రామస్తులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష మోహన్ రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికపై ఎస్సీల భాగస్వామ్యం ఉందన్నారు. ఇతర సామాజిక వర్గాల ప్రజలు ఎన్నిక విషయంలో ఎస్సీల సమస్యల పరిష్కారానికి ఎవరు ప్రాధాన్యత కల్పిస్తారో వారిని ఎన్నుకొని సత్తాను చాటాలన్నారు. ఉపాధ్యక్షుడు కడిమి సాగర్ మాట్లాడుతూ కుమ్మరి గుంట కాలనీని ఏ సర్పంచి, ఏ ఎంపీటీసీ సభ్యులు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. దీంతో దీర్ఘకాలిక సమస్యలు తిష్ట వేశాయని, తాగునీరు రహదారులు డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి బాబురావు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ సమస్య వేధిస్తుందన్నారు. మిగిలిన నాయకులు పెద్దలు మాట్లాడుతూ ఎస్సీల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో పోదూరు కమిటీ నాయకులు, సంఘ పెద్దలు, కుమ్మరి గుంట పెద్దలు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ సారథ్యంలో కూనవరం పంచాయతీకి అభివృద్ధి నూతన దిశ

–ఎమ్మెల్యే ఆదేశాలతో కూనవరం రోడ్ల లో గ్రామాల రూపు మార్పు



**కూనవరం ప్రజాజ్యోతి పిబ్రవరి 23 :**కూనవరం మండలం టేకులబోరు గ్రామంలో పంచాయతీ నిధులతో గ్రామాభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కూనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ ఆధ్వర్యంలో, మిర్యాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు కూనవరం, ఉదయ భాస్కర్ కాలనీ, టేకులబోరు ప్రాంతాల్లో దాదాపు 30 పైచిలుకు వీధుల్లో గ్రావెల్ రోడ్లు వేయిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత పెరిగిందని, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల పరిస్థితి గణనీయంగా మారిందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా కూనవరం పంచాయతీలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, పంచాయతీ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నోముల రామారావు, జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ బుడుగుల బద్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు చెలికాని ఉమా, నాగరాజు, జనసైనికులు శ్రీరామ్, అశోక్ సంతోష్, వెంకన్న, కాంట్రాక్టర్ కుసుమరాజుల సురేష్, షాఫీ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యపై భాధ్యత వహించని శ్రీరామిరెడ్డి సిబ్బంది.

మాలేపల్లి గ్రామస్తులకు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు.
నిర్లక్ష్యతను వ్యవహరిస్తున్న – గ్రామ సర్పంచ్ జ్యోతి విరూపాక్షి.
నెల జీతాలపై శ్రద్ద – ప్రజలకు త్రాగునీరు అందించడంలో సిబ్బంది విఫలం.
భాధ్యత లేని సిబ్బందిపై మాలేపల్లి గ్రామస్థులు పిర్యాదు.



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జ్ : ఫిబ్రవరి 23,(ప్రజా జ్యోతి).**శెట్టూరు మండలం చేర్లోపల్లి పంచాయతీ పరిధిలోని మాలేపల్లి గ్రామంలో గత కొంత కాలంగా త్రాగునీటి సమస్య నెలకొంది.గ్రామంలో త్రాగటానికి సంబధించిన శ్రీరామి రెడ్డి నీరు చాలా రోజులుగా రాక పోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నీటి సమస్యపై బాధ్యత వహించ కుండా శ్రీరామిరెడ్డి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వుందని గ్రామ ప్రజలు తెలుపు తున్నారు.అదే విధంగా గ్రామ సర్పంచ్ జ్యోతి వీరుపాక్షి వారికి సమస్య పట్ల పలుమార్లు వెళ్లి వివరించగా చుట్ట చూపుగా చూసి వెళ్ళడమే గానీ సమస్యను ఇంత వరకూ తీర్చలేదని సర్పంచ్ పై గ్రామస్థులు మండిపడ్డారు.మాలేపల్లి గ్రామంలో గత కొంతకాలంగా తీవ్రమైన తాగునీటి కొరత నెలకొన్నా సంబంధిత వారు పట్టించుకోవడం లేదని.ఈ సమస్యకు ప్రధాన కారకుడు ఆంజనేయులు అనే వ్యక్తి.తనకు అప్పగించిన విధులను సరిగ్గా నిర్వర్తి ంచకపోవడం కనిపిస్తోంది.ఆయన తరచూ డ్యూటీకి రాకపోవ డంతో గ్రామంలో నీటి సరఫరా పూర్తిగా అవ్యవస్థితంగా మారింది.తమ జీతం,బత్యాలు మాత్రం క్రమ తప్పకుండా నిరంతరంగా పొందుతున్నప్పటికీ,ప్రజలకు తాగునీరు అందిం చడంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్నారు.ఈ విషయం పట్ల సంబంధిత ఆంజనేయులు పై పలుమార్లు హెచ్చరించి తెలియజేసినా,చెర్లోపల్లి సర్పంచ్ జ్యోతి వీరుపాక్షి ఇంతవరకూ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ,బాధ్యత వహించాల్సిన వ్యక్తులపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది.ఈ పరిస్థితిపై వెంటనే స్పందించి,బాధ్యత లేని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకొని,గ్రామానికి నిరంతర తాగునీటి సరఫరా కల్పించాలని మాలేపల్లి గ్రామ ప్రజలు గట్టిగా ఈ సమస్యపై డిమాండ్ చేస్తున్నారు.

# మామిడి రైతులకు సబ్సిడీతో పండ్ల రక్షణ కవర్లు పంపిణీ చేసిన షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు రైతులకు సబ్సిడీతో మామిడి కాయల రక్షణ కవర్లను మార్కెట్ యార్డ్ చైర్మన్ సెఫినాయక్ అధికారుల సమక్షంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు శెట్టి నాయక్ మాట్లాడుతూ వేసవి కాలంలో వచ్చేటటువంటి దోస మామిడి కాయల రక్షణ కొరకు కవర్లు వాడడం వల్ల కాయలు పండ్లు నాణ్యతగా ఉంటాయని అలాగే పరిమాణం పెద్దది అవుతాయని తెలియజేశాడు కవర్ల ఉపయోగించడం వలన కాయలపైన దోమలు ఈగలు వాలవని దాని కారణంగా రోగాలు రావని తెలియజేశాడు ఒక్కొక్క కవరు సబ్సిడీతో ఒక రూపాయి మాత్రమే పడుతుందని కూటమి ప్రభుత్వం ఈ అవకాశాన్ని రైతులకు కల్పిస్తోందని ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు శ్రీలేఖ, సింధూరి,శివలీల, మహర్షి, అన్వర్, రజాక్, మహమ్మద్, కన్నా రైతులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సత్తెమ్మతల్లి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి

– మాజీ జడ్పీ ప్రతిపక్ష నేత తోట నవీన్ తనయుడు తోట వరుణ్



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా,జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు,యువ నాయకుడు తోట వరుణ్ అన్నారు.మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో ఉన్న అనిల్ పార్కింగ్ టైల్స్ వద్ద సేనాపతి కన్నబాబు,విజయ దంపతులు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆదివారం శ్రీ సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సోమవారం శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారిని తోట వరుణ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నా బాబు,లక్కోజు కోటి,కోడెల గంగాధర్,దిడ్డి చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

# కులాన్ని కవచంగా చేసుకుని రాజకీయాలు చేయొద్దు

–ముద్రగడపై ఎంపీ సానా సతీష్ బాబు ఘాటు వ్యాఖ్యలు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాపు సమాజం పేరుతో రాజకీయ నాటకాలు ఆడుతున్న ముద్రగడ పద్మనాభంపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.కులాన్ని అడ్డం పెట్టుకుని చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిని సమర్థించడం అత్యంత బాధ్యతారాహిత్యమని ఆయన మండిపడ్డారు.గుంటూరులో ముద్రగడ పద్మనాభరెడ్డి కూటమి ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ సానా సతీష్ బాబు ఒక ప్రకటన విడుదల చేశారు.ముద్రగడ తీరును తీవ్రంగా ఎండగట్టిన ఆయన "మీరు పేరు మార్చుకున్న రోజే కాపుల గురించి మాట్లాడే నైతిక హక్కును కోల్పోయారు.కాపుల ఆత్మగౌరవాన్ని రాజకీయ స్వార్థం కోసం ఉపయోగించుకోవడం మానుకోండి," అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.రాష్ట్ర ముఖ్యమంత్రిని అవమానించేలా మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తూ కులం పేరుతో కవచం కట్టడం సిగ్గుచేటని అన్నారు.అటువంటి వ్యాఖ్యలు మీ కుటుంబ సభ్యులపై వస్తే ఎలా స్పందిస్తారు? ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి," అని ప్రశ్నించారు.అంబటి అరెస్టు పూర్తిగా చట్టపరమైన ప్రక్రియలో భాగమని,దానికి కుల రంగు పూసి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం దురుద్దేశపూరిత రాజకీయమని విమర్శించారు. అంబటి రాంబాబు గతంలో కాపులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా ముద్రగడ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించిన సతీష్ బాబు,కాపు నేతలను ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకున్నది వైసీపీ కాదా అని వ్యాఖ్యానించారు.వైసీపీ హయాంలో కాపులను ఓటు బ్యాంక్‌గా వాడుకుని,ఇప్పుడు మళ్లీ కుల భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళా చర్య అని విమర్శించారు. కుల రాజకీయాలు చేసి ప్రజలను మభ్యపెట్టే రోజులు ముగిశాయని స్పష్టం చేశారు.కాపుల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తు ందని ఆయన తెలిపారు.ప్రతి వేదికపై కాపుల పేరును ప్రస్తావిస్తూ వారినే అవమానించే విధంగా వ్యవహరిస్తున్న ముద్రగడ పద్మనాభం మరియు ఆయన పార్టీ కాపు సమాజానికి క్షమాపణ చెప్పాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు డిమాండ్ చేశారు.

# హెల్మెట్ -సీట్ బెల్ట్ తప్పనిసరి

రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ ఆదేశాలు



**బాపట్ల ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని వన్‌వే రోడ్డుతో పాటు ప్రధాన కూడళ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారు, సీట్‌బెల్ట్ ధరించని నాలుగు చక్రాల వాహనదారులు, సరైన పత్రాలు లేని డ్రైవర్లపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుములు వసూలు చేస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.బాపట్ల పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్, మహిళా ఎస్ఐ షేక్ నశ్రీన్ మాట్లాడుతూ రహదారి భద్రత ఒకరి బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వేగ పరిమితులకు లోబడి వాహనం నడపాలని సూచించారు.హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రాణాలను కాపాడుతుందని, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్ర నేరమని స్పష్టం చేశారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించడమే లక్ష్యంగా పోలీసులు విస్తృత ప్రచారం చేపట్టారని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తేనే సురక్షిత బాపట్ల సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక తనిఖీపై అవగాహన సమావేశం





**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కిర్లంపూడి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ సిబ్బంది,మేట్‌లు హాజరయ్యారు.రాష్ట్ర రిసోర్స్ పర్సన్ లక్ష్మణరావు మాట్లాడుతూ సామాజిక తనిఖీల ద్వారా పనుల్లో పారదర్శకత,జవాబుదారీతనం పెరుగుతాయని తెలిపారు.ప్రతి పనిని నిబంధనల ప్రకారం నిర్వహించాలని,కూలీలకు సంబంధించిన వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.ఏపీవో నాయుడు ఉపాధి హామీ పథకంలో పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచిన విషయాన్ని వివరించారు.దీని వల్ల గ్రామీణ ప్రాంత కూలీలకు అదనపు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.అర్హులైన ప్రతి కూలీకి పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా సిబ్బందిలో పథకంపై స్పష్టత పెరిగిందని,భవిష్యత్తులో పనుల అమలులో మెరుగుదల కనిపిస్తుందని అధికారులు తెలిపారు.

# దేవర చల్ల ప్రసాదంతో జమ్మలమడుగు దద్దరిల్లింది

భారీగా తరలివచ్చిన భక్తులకు చల్లని సేవ

సేవ కార్యక్రమం గా చల్ల ప్రసాదం పంపిణీ





**ఫిబ్రవరి 23 జమ్మలమడుగు టౌన్ ( ప్రజా జ్యోతి న్యూస్) :** జమ్మలమడుగు శ్రీ పెద్దమ్మ తల్లి దేవర రెండవ రోజు గంగమ్మ,పెద్దమ్మ , పోలేరమ్మ దేవస్థానాల నుండి ఉదయం సల్లపోసిన బానాలలో సాయంత్రం నాలుగు గంటల నుండి పాత బస్టాండ్, ఆర్టిస్ట్ బస్టాండ్ మధ్య బానలతో భారీ ఊరేగింపుగా , తప్పెట్లతో, నృత్యాలతో,వెళ్లి కన్నేలూరు మోటు వద్ద ఉన్న పొలిమేర వద్ద సల్ల బానలతో భక్తులకి, ప్రజలకి చల్ల ప్రసాద వితరణ చేశారు. ఈ సల్ల ప్రసాద వితరణ కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి ఇసుకేస్తే రాలనంత జనం వచ్చారు. చల్ల ప్రసాదం తింటే ఆ అమ్మవారు ఆయురారోగ్యాలతో, గ్రామ ప్రజలను, రైతులకు మంచి పంటలు పండుతాయని పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అంగరంగ వైభవంగా జరిగిన సల్ల ప్రసాద వితరణ కు శ్రీ పెద్దమ్మ తల్లి దేవర కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ప్రశాంతంగా ముగించేశారు. అలాగే పోలీస్ శాఖ కూడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాలను దారి మళ్ళించారు. ఎట్టకేటలకు రెండవ రోజు సల్ల ప్రసాదలతో ముగించేశారు.

# ధైర్యంగా పరీక్షలు రాయండి.. ఉన్నత శిఖరాలు అధిరోహించండి!

ఇంటర్ విద్యార్థులకు శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పిలుపు



**ఫిబ్రవరి.. 23 (పోలవరం ప్రతినిధి /ప్రజాజ్యోతి) :** సోమవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ శాప్ (సాప్ ) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు పలు కీలక సూచనలు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

**ఆత్మవిశ్వాసమే విజయరహస్యం:**

విద్యార్థులు పరీక్షల పట్ల ఎలాంటి భయాందోళనలకు లేదా ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆమె కోరారు. పరీక్షా హాల్లో ప్రశ్నపత్రాన్ని స్వీకరించిన తర్వాత, ముందుగా ప్రశ్నలన్నింటినీ జాగ్రత్తగా చదువుకోవాలని సూచించారు. పరీక్ష రాసేటప్పుడు సమయాన్ని సరిగ్గా కేటాయించుకోవడం ఎంతో అవసరమని జగదీశ్వరి గుర్తు చేశారు. ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుంటూ, స్పష్టమైన సమాధానాలతో పరీక్షను పూర్తి చేయాలని పేర్కొన్నారు.

**తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలి:**

"మీ కష్టమే మీ గెలుపుకు మార్గం. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. ఈ పరీక్షలు మీ భవిష్యత్తుకు బలమైన పునాది కావాలి" అని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులై, తమ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని జగదీశ్వరి గారు కోరారు.

# చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం గ్రామంలో గజపూజ ఘనంగా నిర్వహణ





**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23 :** చింతకొమ్మదిన్నె మండలంలోని పబ్బాపురం గ్రామంలో గజపూజ కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుతా నరసింహారెడ్డి, ఏటూరి రామచంద్రారెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గంధం మోహన్ బాబుతో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు. గజపూజలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముఖ్య అతిథులు గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ సంప్రదాయాలు మరియు సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాలు సమాజ ఐక్యతకు ప్రతీకలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పుతా నరసింహారెడ్డి హాజరుకావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆయనకు గ్రామ ప్రజలు హర్షాతిరేకాలతో ఘన స్వాగతం పలికారు.

# తహశీల్దార్ వేదింపులు తాళలేక పోతున్నాం -గ్రామ రెవెన్యూ అధికారుల ఆరోపణలు



**బుట్టాయగూడెం ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**-బుట్టాయిగూడెం మండల తహశీల్దార్ వేదింపులు తట్టుకోలేక పోతున్నామని గ్రామ రెవెన్యూ అధికారులు ఆరోపిస్తున్నారు.సోమవారం బుట్టాయగూడెం మండలం లోని విఆర్ఓలు తహశీల్దార్ వేదింపులపై పత్రిక ప్రకటన విడుదల చేశారు.తహశీల్దార్ విఆర్వోలను అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని తెలిపారు.విఆర్వోలు ఎక్కువ మంది గిరిజనులు కావడంతో కులం పేరుతో కూడా తహశీల్దార్ దూషిస్తున్నారని ఆరోపించారు.మహిళా విఆర్వో లను కూడా తన ఇష్టం వచ్చినట్లు చెప్పుకోలేని విధంగా మాట్లాడుతున్నారని అన్నారు.జీతాలకోసం ఎంతో ప్రాధేయపడితేనే గాని సంతకం చేస్తున్నారని వారు తెలిపారు.రెడ్డి గణపవరం విఆర్వో గొల్లపల్లి జెన్నీఫర్ తహశీల్దార్ వేదింపులు వల్లే అనారోగ్యంపాలై, కనీసం ఆసుపత్రిలో చూపించు కోవడానికి సెలవు కూడా ఇవ్వక పోవడం వల్ల సోమవారం ఉదయం మరణించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పగలు రాత్రి తేడా లేకుండా సెలవు రోజుల్లో కూడా పనిచేస్తున్నా తహశీల్దార్ తమను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి తహశీల్దార్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదని కానీ కార్పొరేట్ కంపెనీలకైతే ఎకరా 99 పైసలకు కట్టిబెడుతూ పేదలకు మాత్రం తీవ్రంగా మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

ఆదాని కంపెనీలకు లక్షలాది ఎకరాలు భూములు ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద భూమి ఉంది పేదలకు భూములు ఇవ్వడానికి ప్రభుత్వ వద్ద భూములు లేదనడం సిగ్గుచేటు

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ




**గుంతకల్లు ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదని కానీ కార్పొరేట్ కంపెనీలకైతే ఎకరా 99 పైసలకు కట్టిబెడుతూ పేదలకు మాత్రం కూటమి ప్రభుత్వం తీవ్రంగా మోసం మోసం చేస్తుందని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ అన్నారు. సోమవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని పేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని టీటీడీ కల్యాణ మండపం నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వచ్చి అక్కడ ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ , ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సాకే హరి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన్న , పూలే యువజన సంఘం రాష్ట్ర నాయకులు చంద్ర చర్ల హరి , రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ , అరుణోదయ నాయకులు చంద్రప్ప, పీడియాష్య విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు వినోద్ కుల నిర్మూ లన పోరాట సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఓబులయ్య మాట్లాడుతూ అనంతపురం నగరం, రూరల్ పరిదిలో వివిధ కాలనీలలో పేదలు బాడుగ ఇళ్లల్లో అనేక సంవత్సరాలుగా నివసిస్తూ ఉన్నారని, వీరందరూ చిన్నచిన్న కూలి పనులు చేసుకుని బతికే నిరుపేదలు అయితే వీరందరూ కక్కలపల్లి గ్రామపంచాయతీలోని, ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 213--6 లెటర్ లో పేదలు పూరి గుడిసెలు వేసుకొని నివసించుచున్నారు. ఇప్పటికే వీరందరూ అనేకసార్లు జిల్లా కలెక్టర్ కి, ఆర్డిఓ కి, తాహసిల్దార్ కి అర్జీలు ఇవ్వ డం జరిగినది. అయినా పేదలకు ఇళ్ల పట్టాలు మంజూ రు చేయకుండా ప్రభుత్వం నిర్ల క్ష్యం చేయడం జరుగుతున్నది. పేదలు వేసుకున్న గుడి సెలను తొలగించి ఆ స్థలాలను కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపా రులు కబ్జా చేయడానికి ప్రయ త్నిస్తూ పేదను బెదిరించ డం జరుగుతున్నది.రాష్ట్ర ప్రభు త్వం ఎన్నికల హామీ మేరకు అర్హులైన నిరుపేద లందరికీ పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతా లలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది. కావున దయచేసి ఈ పేదల మీద దయ ఉంచి పై సర్వే నంబర్లు పూరి గుడిసెలు వేసుకున్న పేదల అందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవా లని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వ డం లేదని కానీ కార్పొరేట్ కంపెనీలకైతే ఎకరా 99 పైసలకు కట్టిబెడుతూ పేదలకు మాత్రం తీవ్రంగా మోసం చేస్తున్నారని ఈ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ పెట్టుబడిదారు వర్గాలకు ఉపయోగపడే విధానా లను మాత్రమే అమలుప రుస్తూ పేదల సంక్షేమానికి తీవ్రంగా నష్టం చేస్తున్నదని, విద్య వైద్య రంగాన్ని పూర్తిగా పేదలకు దూరం చేస్తూ కార్పొ రేట్ కంపెనీలకు అప్పచెప్పుతు న్నదని ఆదాని, సోలార్ కంపెనీలకు లక్షలాది ఎకరాల భూములు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర భూములు ఉన్నాయి. కానీ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర భూములు లేవని తెలప డం సిగ్గుచేటు ని తీవ్రంగా రాష్ట్ర ప్రభుత్వం మీద ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగినది . కక్కలపల్లి గ్రామపంచాయ తీలో ప్రభుత్వ భూమిలో వేసుకున్న పూరి గుడిసెల ప్రజలకు పట్టాలు ఇచ్చేంత వరకు అండగా ఉంటామని పేదల మీద దౌర్జన్యం చేసి వారి స్థలాలను కబ్జా చేయాలని ప్రయత్నిస్తే ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని ప్రభు త్వాన్ని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నగర అధ్యక్షులు దావీద్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు జిలాన్, రామ్ దాస్, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ శెట్టి, లింగమయ్య, ఈశ్వర య్య, నరసప్ప, లక్ష్మీనారాయ ణ, దాదుబీ, నాగరత్నమ్మ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు శివయ్య , అరుణోదయ కళాకారులు ముత్యాలు, రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కంబాల చిన్న కుమార్తే పుట్టినరోజు, పెళ్లి రోజు వేడుకలు




**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 23 ::** తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం గోకవరం సత్య కృష్ణ ఫంక్షన్ హాల్ లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారి. చిన్న కుమార్తె, అల్లుడు చిట్టేల జ్యోతి పవన్ కుమార్, అపర్ణ అచ్యుత సింహ ప్రియాంక పెళ్లి రోజు అలాగే అపర్ణ అచ్యుత సింహ ప్రియాంక పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కంబాల శ్రీనివాసరావు గారి చిన్న కుమార్తె, అల్లుడు అమెరికాలో ఉండటంతో, కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మ దేవి గంగా రత్నం దంపతులు కేక్ కటింగ్ నిర్వహించి, వారికి వీడియో కాల్ ద్వారా శుభాకాంక్షలు తెలిపి, దీవించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అభిమానులు, కుటుంబ సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# గడప లోపలే కులం గడప దాటితే హిందువులం ఆర్ఎస్ఎస్ సద్భావన సదస్సులో వక్తల సందేశం.




**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 23 ::** 22 2 2026 తేదీ సాయంత్రం నాలుగు గంటలకుకోరుకొండ రెడ్డి పంతులు సత్రంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సద్భావన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రాంత గో సేవ సహప్రముఖ్ఓలేటి నారాయణ కుమార్, రాజమండ్రి జిల్లా ఆర్ఎస్ఎస్ సేవా ప్రముఖ్ శివ బాల మాట్లాడుతూ కులం ఏదైనప్పటికీ హిందూ సమాజమంతా సంఘటితంగా ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి ఉండాలని బ్రిటిష్ వాళ్ళు హిందూ సమాజాన్ని కులం పేర మతం పేర విభజించి పాలించారని హిందువులలో అనైక్యత కారణంగా వందల సంవత్సరాలు ఈ దేశంవిదేశీయుల విదర్మీయుల పరిపాలనలో మగ్గిపోయిందని ,హైందవ చైతన్యమే భారత సంక్షేమమని ,భారత సంక్షేమమే విశ్వ కళ్యాణమని సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని కోరుకునేదే హిందూ ధర్మం అని, సర్వేజనా సుఖినోభవంతు, లోకాన్ సమస్తా సుఖినోభవంతు అని కోరుకునేదే సనాతన ధర్మం అని, కుల వైసమ్యాలతో హిందూ సమాజం విచ్ఛిన్నం కాకూడదని ఈ సమాజంలో అంటరాని వాళ్ళు అంటూ ఎవరూ లేరని అన్ని కులాలు అన్ని వర్గాలు సోదర భావంతో దేశ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి, మట్ట మంగరాజు, రిమ్మలపూడి సుబ్బరాజు,ఇనకోటి బాపన్న దొర, ఉంగరాల ఆది విష్ణు, కొత్తపల్లి సత్యనారాయణ,పంతం సత్తిబాబు, సూరపురెడ్డి రమణ, ముక్క శ్రీను, ముప్పిడి నాగేశ్వరరావు, అడపా దొరబాబు, కటకం బూరయ్య, కామిశెట్టి నాగేశ్వరరావు, మిరియాల వెంకన్న దొర, దాడిశెట్టి శ్రీను, మారినీడి రంగబాబు, తగరంపూడి గణపతి, పచారి నరసింహమూర్తి, రాపేటి సూర్యచంద్రం, సత్తిరాజు సుబ్రహ్మణ్యం, కాశీభట్ల నరసింహమూర్తి,ఏగి సాంబశివ, సుంకర త్రిమూర్తులు, కరి బండి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



# చిత్రహింసలు పెడుతున్నాడు బీఆర్ఎస్ కౌన్సిలర్ భార్య ఆరోపణ

తాండూరు : వికారాబాద్ జిల్లా తాండూర్ ఒకవైపు రాజకీయాల్లో కీలక పదవిలో ఉంటూ, మరోవైపు ఇంట్లో భార్యను చిత్రహింసలకు గురిచేస్తున్న 7వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఇర్షాద్ అసలు రూపం బయటపడింది. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆయన భార్య అతీయ మీడియా సాక్షిగా కన్నీటి పర్యంతమయ్యారు. తనకు, తన సోదరులకు తన భర్త ఇర్షాద్ నుంచి ప్రాణహాని ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లయిన మూడు నెలల నుంచే ఇర్షాద్ తనను వేధించడం మొదలుపెట్టారని ఆమె పేర్కొన్నారు. ఏ చిన్న కారణం దొరికినా క్రూరంగా కొట్టేవాడని, పశువుకన్నా హీనంగా చూసేవాడని వాపోయారు. నన్ను చిత్రహింసలకు గురిచేస్తూ నరకం చూపించాడు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇంత నీచంగా ప్రవర్తిస్తారని అనుకోలేదు అని ఆమె ఆరోపించారు.ఇర్షాద్ ఒక యువతితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, మరో యువతీతో రహస్యంగా రెండో వివాహం కూడా చేసుకున్నాడని అతీయ సంచలన విషయాన్ని బయటపెట్టారు. ఈ రెండో పెళ్లి విషయం బయటకు తెలిస్తే చంపేస్తానని తనను కత్తితో బెదిరించాడని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రోజు కూడా తనపై దాడి చేసి భయపెట్టాడని, ప్రాణభయంతోనే తన సోదరులకు సమాచారం అందించానని వివరించారు. తప్పు తన దగ్గర పెట్టుకుని ఇర్షాద్ కావాలనే రాజకీయం అంటూ తప్పుదోవ పట్టిస్తున్నాడు. తన అక్రమ సంబంధాలను ప్రశ్నించినందుకే నాపై కక్ష గట్టాడని, గతంలో కూడా నా సోదరులను చంపేస్తానని, తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరించాడు అని అతీయ తెలిపారు.ప్రస్తుతం ఈ ఉదంతం రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. ఒక ప్రజాప్రతినిధి తన భార్యపైనే ఇలాంటి దాడులకు పాల్పడటంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తక్షణమే స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకుంటున్నారు...

# అటా..ఇటా..? కారా?హస్తమా.. ?

## సందిగ్దంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం

**సంగారెడ్డి :** బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కారు దిగి హస్తం గూటికి చేరిన విషయం తెలిసిందే.

వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్ రెడ్డి పేరుతో ఉన్న క్రషర్ల వద్ద తనిఖీలు చేయడం, ఈడీ దాడులు జరగడం, ఆ పై మధుసూదన్ రెడ్డి అరెస్టు, రూ. 300 కోట్ల మేర క్రషింగ్ లో అక్రమ మైనింగ్ జరిగిందని అధికారులు గుర్తించడం ఈ వరుస వివాదాలతో మహిపాల్ రెడ్డి అప్పట్లో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. తన సోదరుడు మధుసూదన్ రెడ్డిమనోవేదనకు గురై కన్నీళ్లు పెట్టుకున్న సందర్భం కూడా లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఏనాడూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు లేవని కనీసం ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ వచ్చినా వెళ్లకుండా నిమ్మకుండిపోయారు. ఇదే క్రమంలో పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినా ఏనాడు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులను దూరం పెడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోని పెట్టకుండా మాజీ సీఎం కేసీఆర్ ఫోటోని ఎందుకు పెట్టారని ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోని ఏర్పాటు చేసి కార్యాలయంలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేయడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ ప్రారంభమైంది. మరోవైపు పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కేసు వేయడంతో ఎక్కడ అనర్హుడిగా తన సభ్యత్వం రద్దు అవుతుందోనని భయంతో తిరిగి బి ఆర్ ఎస్ లో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ధ్వంసం చేసి గలాటా సృష్టించిన కాంగ్రెస్ నాయకుల తీరుకు స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సీఎం ఫోటో పెట్టుకోవడం తన ఇష్టమని మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఆయన ఫోటో ఉంటే తప్పేమిటని ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. గుమ్మడిదల మండలంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ విషయమై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు ఇవ్వాలని కోరగా తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని చెప్పింది ఎవరని అదొక పార్టీనా మీరు ఒక నాయకులేనా అంటూ దూషించడం పై కాంగ్రెస్ నాయకులు ఖంగు తిన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన ఘటనలతో మనస్థాపానికి గురైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని విశ్వసనీయ సమాచారం. అప్పట్లో జరిగిన అసెంబ్లీలో మాజీ సీఎం కేసీఆర్ ను పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కలవడంతో తిరిగి గులాబీ గూటికి చేరతారా అని ప్రచారం జోరుగా సాగింది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,